నేటి దినపత్రిక
సూర్య
శనివారం
13 జనవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# మహోత్సవంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

19న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవం 2



## వత్సవాయి తహసీల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

2లో..






























## జనసేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ కొత్తపూడి గ్రామ పర్యటన

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ కొత్త పూడి గ్రామ పర్యటన గ్రామ టిడిపి శ్రేణులతో కలిసి నిర్వహించారు. బందరు మండలం కొత్త పూడి గ్రామంలో జనసేన టిడిపి ఉమ్మడి కార్యచరణ తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. ఎన్నికల్లో జనసేన టిడిపి శ్రేణులు ఐకమత్యంగా ఉండి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలను రామకృష్ణ దృష్టికి తీసుకువస్తూ తాగునీటి సమస్య, ఇళ్ల స్థలాల పంపిణీ రోడ్లపరిస్థితి, స్మశానవాటికల అభివృద్ధిలేమి తదితర గ్రామ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరించాలని గ్రామ మహిళలు కోరారు. జనసేన టిడిపి కూటమికి కొత్త పూడి గ్రామం మద్దతుగా నిలుస్తుందని రానున్న ఎన్నికల్లో ఈ గ్రామం నుండి అత్యధిక మెజార్టీ ఇస్తామని గ్రామ ప్రజలు తెలియజేశారు. గ్రామప్రజల సమస్యలపై స్పందించిన బండి రామకృష్ణ రానున్న జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వమని ఇది ప్రజా ప్రభుత్వమని గ్రామంలో సమస్యలన్నిటికీ దశల వారీగా పరిష్కరిస్తూ త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని రాబోయే ప్రభుత్వంలో సహకారం అందిస్తామని గ్రామస్తులకు బండి రామకృష్ణ హామీ ఇచ్చారు. కొత్త పూడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు. అనంతరం గ్రామంలో జన్యుపరమైన సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పరిస్థితి తెలుసుకున్న బండి రామకృష్ణ చిన్నారి తల్లికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి నాయకులు పరింకాయల శివాజీ గణేష్, బొల్లా వెంకట ప్రసాద్, పరింకాయల శేఖర్, మెరుగు రమేష్, పెద్దిశ్యాంబాబు, పరింకాయల రాధాకృష్ణ, అరవ ఇంద్ర, గల్లా తిమోతి, గద్దంరాజు, వంపుగడవల చౌదరి, మహమ్మద్ సమీర్, యం.డి.భాషీ, కర్రరామకృష్ణ, జన్ను నాగరాజు, వాకాలరావు, ఉడుములబుజ్జి, వాసు, మణి బాబు, కొండ మేస్త్రీ కునపూరెడ్డిప్రసాద్, ఊచ చంటి, సాయి, సుదర్శన్, గణేష్, తోట భాస్కర్, శాయనశివ, రామ్ జ్యోతి, రాజు, హర్ష, సాయిగణేష్, రాజేష్ గ్రామ జనసేన టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి



**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో శుక్రవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెదేపా బీసీ సెల్ నేతలు చిట్టిబాబు, మధు బాబు నందిగామ మండల,పట్టణ తెదేపా బీసీ సెల్ నేతలు,తెదేపా నేతలతో కలిసి జయహో బీసీ కార్యక్రమం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రూ 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసి ద్రోహి జగన్ రెడ్డి,ఆదరణ లాంటి 30 పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారు.ఈ నాలుగున్నర ఏళ్లలో 70 వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయలేదు. బీసీలు శ్రమజీవులు చారిత్రాత్మకంగా గాని వారసత్వ పరంగా గాని ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల అణిచివేయబడిన ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చేస్తున్నామన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా "బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిశ్చయించిన" పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.బీసీ సెల్ నేతలతో కలిసి జయహో బీసీ ప్రచార రథాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది.జయహో బీసీ ప్రచార రథంలో తెదేపా బీసీ సెల్ నేతలు గ్రామ గ్రామాన తిరుగుతూ ఈ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలను అక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలి. రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలపడానికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, బిసిసెల్ నాయకులు పాల్గొన్నారు.

# మహోత్సవంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవం**

**19న జరిగే కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషిచేయాలి**

**సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 12, మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిరూపమైన 125 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివ నం ప్రారంభ మహోత్సవం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా 19న జరగనుందని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాయుతంగా వ్యవహరించి కార్యక్రమం విజయవంతా నికి కృషిచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహణపై శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. సీపీ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీసీపీ విశాల్ గున్ని, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులతో కలిసి కార్యక్రమానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. పటిష్ట భద్రత, బందోబస్తు, బారికే డింగ్, పార్కింగ్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, రవాణా, సభా వేదిక తదితరాలకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బహిరంగ సభ ఆనంతరం విజయవాడ స్వరాజ్య మైదానంలో గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులపై ప్రజలు వస్తారని..అందువల్ల జిల్లాల వారీగా బస్సుల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం తదితరాలకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజాప్రతినిధులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు నగరంలోని వివిధ కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని.. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, డీసీపీలు వి.అజిత, చక్రవర్తి, ఆర్ అండ్ బీ ఎస్ఈ వీకే విజయశ్రీ, వీఎంసీ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈఈ ఎల్.రమాదేవి, రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొడాలి నాని లాంటి వైసీపీ నేతలతో రాజకీయాలు బ్రష్టు పడుతున్నాయి



**గుడివాడ, మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా రాజకీయాలను కొడాలి నాని లాంటి వైసీపీ నేతలు బ్రష్టు పట్టిస్తున్నారని మాజీ ఉపసభాపతి టీడీపీ నాయకులు మండలి బుద్ధప్రసాద్ విమర్శించారు. ఈనెల 18న గుడివాడలో జరగనున్న చంద్రబాబు రా.. కదిలిరా బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి పైవిధంగా స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు పూజా కార్యక్రమాలు నిర్వహించి సభా ఏర్పాట్లను మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. అరాచకాలపై నిరంతరం పోరాడుతూ, కష్టాలు పడుతున్న చంద్రబాబుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కొల్లు రవీంద్ర కోరారు. అన్న ఎన్టీఆర్ రోజులు గుర్తుకు వచ్చేలా లక్ష మందితో గుడివాడ సభ నిర్వహిస్తామన్నారు. 10ఏళ్ల క్రితం వరకు కృష్ణా జిల్లా అంటే గర్వంగా చెప్పుకునే స్థితి నుండి కొడాలి నాని లాంటి వ్యక్తులతో పనికిరాని రాజకీయ వేత్తలు ఉన్న జిల్లాగా పేరు రావడం బాధాకరమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఆయనకు ఘన నివాళులర్పించేలా, చంద్రబాబు సభ జరగడం గుడివాడ ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్టు టీడీపీ గుడివాడ ఇంఛార్జి వెనిగండ్ల రాము చెప్పారు. రాష్ట్రమంతా గుడివాడ వైపు చూసేలా, రా.. కదిలిరా సభను ప్రత్యేకంగా నిర్వహిస్తామన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వంచన, దుర్మార్గాన్ని ప్రజలు గుర్తించాలని వెనిగండ్ల కోరారు. మరోసారి గుడివాడలో టీడీపీ జెండా ఎగిరేస్తామని మాజీ ఎమ్మెల్యే రావి చెప్పారు.18వ తేదీతో బూతుల ఎమ్మెల్యే నాని రాజకీయాలకు ఫుల్ స్టాప్ పడుతుందని కేశినేని చిన్ని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి పిన్నమనేని, బాబ్జీ, దింట్యాల రాంబాబు, వాసే మురళి, జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, జిల్లాలోని టిడిపి ఇన్చార్జ్ లు, టిడిపి, జనసేన నేతలు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు





తహసీల్దార్



గ్రామ సర్పంచ్

**లంచంతో పట్టుపడ్డ తహసీల్దార్, గ్రామ సర్పంచ్**

**వత్సవాయి జనవరి 12 మేజర్ న్యూస్ :** మండల తహసీల్దార్ పి.వైకుంఠ రావు పై రాబడిన రహస్య సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసిన ఏసీబీ అధికారులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహసీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఏసీపీ అడిషనల్ ఎస్పీ స్నేహిత మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆళ్ళూరుపాడు గ్రామానికి చెందిన ఇనాం భూముల సమస్య పరిష్కారానికై ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని జీవో జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలను అనువుగా చేసుకున్న తహసీల్దార్ అదే గ్రామానికి చెందిన సర్పంచ్‌తో కుమ్మక్కై రైతుల నుండి ఎకరానికి రూ.60వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు, అదే గ్రామానికి చెందిన పణితి గోపాలకృష్ణ అనే రైతు వారి బాబాయి పణితి కొండ భూమి 80 సెంట్లకు రూ.50,400లు ఇవ్వాలనే ఒప్పందం మేరకు అతను ఏసీబీని ఆశ్రయించడం జరిగింది. ఆయన ఫిర్యాదు మేరకు తహసీల్దార్‌ను, ఆ గ్రామ సర్పంచ్ వై.నరేంద్రపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో సంక్రాంతి సంబరాలు



## ముఖ్య అతిథిలుగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## ట్రస్ట్ ఆవరణలో ఆకట్టుకున్న సంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలు

**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 12, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం ఆత్కూర్‌లోని విజయవాడ చాప్టర్ స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వారి సతీమణి ఉషా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి వంటి ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులు వేదవ్యాస ఆనంద భట్టర్, ప్రముఖ గాయకురాలు ఎస్పీ శైలజ వంటి వారు సంక్రాంతి పండుగ విశిష్టతను తమ ప్రవచనాలు, పాటలు ద్వారా తెలియచెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఎందరికో అదర్శం, స్ఫూర్తి దాయకం అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న సంక్రాంతి పండుగ మంచి సంప్రదాయాన్ని కొనసాగిస్తుందన్నారు. వృత్తిపరంగా మనం ఏ ప్రదేశంలో ఉన్నప్పటికీ సంక్రాంతి పండుగకి మాత్రం సొంత ఊరు చేరుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం మంచి శుభ సూచికమన్నారు. ఎన్నో ప్రయాశాలు ఎదుర్కొని అయోధ్య రామమందిర నిర్మాణం ప్రారంభం అవుతున్నందున ఈ సంక్రాంతి ఎంతో ప్రత్యేకం అని, ప్రతి ఒక్కరిలో క్రాంతి నింపాలని, తెలుగు వారందరికీ దేశ ప్రధాని మోదీ తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి అని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల కలయికతో ఈ వేడుకలను స్వర్ణభారత ట్రస్టులో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతు బిడ్డగా పుట్టిన తనకు గ్రామీణ వాతావరణం అంటే ఎంతో ఇష్టం అని చెప్తూ సంక్రాంతికి పెద్ద లను స్మరించుకుని వారితో అనుబంధాన్ని నేటి పిల్లలకు వివరించాలని చెప్పా రు. సంప్రదాయ, సంస్కృతికి అద్దం పట్టే సంక్రాంతిని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడంలో ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. పంట ఇంటికి వచ్చినందుకు సుఖసంతోషాలకు గుర్తే సంక్రాంతి అని గుర్తు చేశారు. స్వామి వివేకానంద బోధనలు అసాధారణ మైనవి, ఆయన జయంతి రోజు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారత్ ట్రస్ట్ ఎండీ దీపా వెంకట్, మాజీ మంత్రి స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాసరావు, పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, రైతు నేస్తం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ మాగంటి బాబు, ట్రస్ట్ సభ్యులు సీహెచ్ ప్రసాద్, ఎం.ప్రభాకరరావు, ఎం.రాజయ్య, ఏ.అశోక్, విశ్వనాథ్, టి.కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ, పత్రికా రంగంలో విశేష కృషికి న్యాయవాది దుక్కిపాటికి డాక్టరేట్



**గుడివాడ, మేజర్ న్యూస్:** సామాజిక సేవ, పత్రికా రంగంలో విశేష కృషికి ప్రముఖ న్యాయవాది దుక్కిపాటికి రాధాకృష్ణ మూర్తికి మేజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ ఫరిధాబాద్ గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసింది. సోషల్ సర్వీసుతో పాటు, పత్రికా రంగంలో విశేష కృషి, న్యాయవాదిగానే కాకుండా, కరోనా సమయంలో విశేష సేవకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకోవడం శుభపరిణామమని ఈ అవార్డ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సీపీ యాదవ్, చైర్మన్ డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు పేర్కొన్నారు.

## వైభవంగా కూడారై మహోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో కూడారై మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 27 వ రోజు అయిన శుక్రవారం గీతామందిరంలో కూడారై పాశూరం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహోత్సవంలో భాగంగా గోదారంగనాధులకు విశేష అభిషేకాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కూడారై మహోత్సవంలో 108 గంగానాలతో నేతి ప్రసాదాలను భక్తులచే ప్రత్యేకంగా నివేదన చేయగా విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, శ్రీలక్ష్మీ సహస్ర నామ స్తోత్ర పారాయణాలను భక్తులు సామూహికంగా నిర్వహించగా భక్తి గీతాలను సైతం ఆలపించారు. చెన్నగిరి మల్లిఖాంబ, మాదివాడ అన్నపూర్ణ, లక్ష్మీతాయరమ్మ, వెంకటలక్ష్మీ ( స్వప్న), అరుణ కుమారి తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా అర్చక స్వామి దివి నరసింహామూర్తి తీర్ధప్రసాదాలను వితరణ చేశారు. ఆలయ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరి బాబు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలను కమిటీ పాలక సభ్యులు పాలేటి చంటి, పర్వతనేని ఆనంద్‌తో కలిసి తహశీల్దార్ ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా కబాడ్డీ, ముగ్గుల పోటీల వంటివి ఏటా ఏర్పాటుచేసి సంక్రాంతి సంబరాలుగా నిర్వహించడం అభినందనీయమని తహశీల్దార్ పేర్కొన్నారు. స్టేడియం కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వం, వ్యక్తిగత స్వాతంత్య్రం నిలుపుకోవడానికి వివేకానంద రచనలు స్ఫూర్తి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సమాజంలో వ్యక్తిత్వం పెంచుకోవడానికి వ్యక్తిగత స్వాతంత్ర్యం నిలుపుకోవడానికి స్వామి వివేకానంద రచనలు యువతకు సూర్తి నిస్తాయని మాజీ ఉపసభాసపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ఉపసభాపతి కార్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహానికి మండలి బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. వివేకానందుని రచనలు జాతికి జవసత్వాలు ఇచ్చే సాహిత్యాలని యువతరం వాటి నుండి ప్రేరణ పొంది నిర్భయులుగా తయారు కావాలని రాజ్యాంగం మనకు ప్రసాదించిన వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవాలని బుద్ధప్రసాద్ అన్నారు. పాలకుడు వ్యతిగత స్వాతంత్ర్యాన్ని నిర్భంద విధానాలతో హరిస్తున్న సందర్భాలలో యువతరం కళ్ళు తెరచి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల కన్నయ్య, మోగావత్తు గోపి, విశ్వనాధుని మురళి కృష్ణ, బచ్చు రఘునాథ ప్రసాద్, లింగం బాబూరావు, కొట్టి విజయ్, పాండు రంగారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కనుల పండగలా కూరడవల్లి మహోత్సవాలు



**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఉత్సవాల్లో విశిష్టమైన27వ రోజు పురస్కరించుకొనిశుక్రవారం కూడరవల్లి మహోత్సవం కన్నుల పండుగ జరిగింది, గోదా సమేత శ్రీ కృష్ణమూర్తి ఉత్సవ మూర్తులను రామానుజుల వారిపల్లకి సేవతో ఆండాళ్ గోష్టి సభ్యులు మేళ తాళాలు మంగళ వాయిద్యా నడుమ పసుపు కుంకుమ పువ్వులు చీర గాజులు పండ్లు ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు, అర్చక స్వాములు దీవి రత్నమాచార్యులు వేదమంత్రోచ్ఛారణ నడుమ గోదా సమేత శ్రీ కృష్ణమూర్తి స్వామి వారికి విశేష అర్చనలు అనంతరం 108 గిన్నెలతో పాయసం నివేదన చేసి పూజలు చేశారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన కార్యక్రమం



**జగ్గయ్యపేట జనవరి 12 మేజర్ న్యూస్ :** పట్టణంలోని తాహాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం నిరసన కార్యక్రమంలో భాగంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 32వ రోజు రోజు శుక్రవారం అంగన్వాడీలు, హెల్పర్స్ ముగ్గులతో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జెండాలు చేతబూని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని నినాదాలు ఆట, పాటలతో ప్రభుత్వానికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, బి రాము, రావేళ్ళ శేషు, ఏం స్వామి, అంగన్వాడి యూనియన్ నాయకులు టి మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ, మేరి, లీల జానమ్మ, ఉమారాణి, ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి కోడి పందాలు, జూదాలు నేరం



**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:** పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి పి సాయి బాబు అధ్యక్షతన నందిగామ రెవెన్యూ డివిజనల్ వారి కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, జూదలు ఆడుట చట్ట రిత్యా నేరం అని అటువంటి కార్యక్రమంలు నిర్వహించకుండా చూడాలి అని సంబంధిత ఆదికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంనకు నందిగామ ఏసీబీ జనార్ధన్ నాయుడు, డివిజన్ పరిధిలో గల తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ డిపార్ట్మెంట్ వారు, వెటరినరీ డిపార్ట్మెంట్ వారు, మెడికల్ డిపార్ట్మెంట్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం- సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జిల్లా స్థాయి సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి ఏస్సార్వైఎస్పీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, హైస్కూల్ విభాగంలో పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థుల (1980-83 బ్యాచ్) ఆత్మీయ కలయిక శుక్రవారం అంబరాన్నంటేలా సాగింది. శ్రీమంతు రాజా కళాశాలలో జరిగిన ఈ వేడుకలో సంక్రాంతి పర్వదిన సంబరం ఉట్టిపడింది. సంక్రాంతి రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు, చెరకు గడలు, చిన్ననాటి తినుబండారాలను ఏర్పాటు చేశారు. చెన్నయ్, బెంగుళూరు, వైజాగ్, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు 170 మంది ఆత్మీయ కలయికలో పాల్గొని చిన్ననాటి స్నేహితులతో కలిసి నాటి మధురానుభూతులను గుర్తుచేసుకున్నారు. కుటంబ సభ్యులతో కలిసి పలువురు పూర్వవిద్యార్థులు తరలివచ్చారు. విశ్రాంత ప్రిన్సిపాల్ నల్లూరి రామారావు దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు కేశనకుర్తి శరత్ బాబు, టిఎన్ వి. శాస్త్రి, మిక్కిలినేని మధు, ఎండి.గౌస్, ఉమ్మనేని సాయిబాబు, అన్నవరపు పాండురంగారావు, పాలడుగు రత్నబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పేదలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : ఎంపీపీ



**చల్లపల్లి - మేజర్ న్యూస్ :** పేదలు ఆరోగ్యంపై శ్రద్ద వహించాలని ఎంపీపీ కోట విజయ రాధిక సూచించారు. శుక్రవారం చల్లపల్లి ఎస్టీ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు తరలివచ్చి దాదాపు 300 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చేకు చిన్నరాట్నాలు, పీఏసీఎస్ ఛైర్మన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి), వైసీపీ నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, ఈఓఆర్డి బూరేపల్లి అశోక్, పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉదయభాను కృషితో మట్టి రోడ్డు ఏర్పాటు



**జగ్గయ్యపేట జనవరి 12 మేజర్ న్యూస్ :** మండలంలోని బండిపాలెం గ్రామంలో ఈద్గా వెళ్లేందుకు, ముస్లిం స్మశానవాటికకు వెళ్లేందుకు నూతన రహదారి మార్గన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఈద్గా వద్ద నమాజు చేసుకోవడానికి, స్మశాన వాటికకు వెళ్లాలంటే రాళ్లు, గుంటలు ఉండడంతో ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. దీంతో బండిపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభ్యులు ఉదయభాను దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి చిట్యాల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు మారెళ్ళ పుల్లారెడ్డికి తెలియజేయగా 200 మిషన్ ఏర్పాటు చేసి సుమారు 50 వేల రూపాయల వ్యయంతో మట్టి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. అనంతరం గ్రామ ముస్లిం సోదరులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రన్ హుసేన్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొహిద్దిన్, గౌరవరం మాజీ సొసైటీ అధ్యక్షులు బాలి సైదా, బండిపాలెం సొసైటీ అధ్యక్షులు కాసరగడ్డ రామారావు, బండిపాలెం వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద బోధనలే నేటి యువతకు మార్గదర్శకాలు



డా.నందమూరి లక్ష్మీ పార్వతి

ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిన వ్యక్తి వివేకానంద : కొమ్మినేని

ఉభయ రాష్ట్రాలకు చెందిన 25 మందికి సంఘ మిత్ర పురస్కారాలు

ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద 161వ జయంతి వేడుకలు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద బోధనలతో యువతను జాగృతం చేయవలసిన భాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్ పర్సన్ డా నందమూరి లక్ష్మీ పార్వతి అన్నారు. శుక్రవారం విజయవాడ లోని హోటల్ ఐలాపురంలో గల కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ మిత్ర జాతీయ ప్రతిభా పురస్కార వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించిన ఈ వేడుకలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 25 మందికి సంఘ మిత్ర జాతీయ పురస్కారం 2024 అవార్డులను అందచేశారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిధి ఆంధ్రప్రదేశ్ సి.ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన వ్యక్తి వివేకానంద అని, సమాజంలో వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన వ్యక్తులను గుర్తిస్తూ ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు డా.అద్దంకి రాజా యోనా సంఘ మిత్ర పేరుతో పురస్కారాలనివ్వడం హర్షణీయం మన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫీ మాట్లడుతూ యువత తమలో దాగివున్న నైపుణ్యాలను గుర్తెరిగి తద్వారా సామాజిక చైతన్యానికి, దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జ్యోతి ప్రజ్వలన తో సభను ప్రారంభించి, వివేకానంద చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ రాష్ట్ర కార్యదర్శి యం. బాలగంగాధర్ తిలక్, పుడమి సాహితీవేదిక అధ్యక్షుడు డా.చిలుముల బాల్ రెడ్డి, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మేదర సురేష్ కుమార్, ప్రముఖ సాహితీ వేత్త కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా నందిగామ







## అభివృద్ధిలో స్పీడ్ గా దూసుకెళ్తున్న మొండితోక సోదరులు : మంత్రి జోగి రమేష్

**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:** పట్టణంలో రూ.22 లక్షల వ్యయంతో ఆధునికరించిన డా"బాబు జగజ్జీవన్ రామ్ భవన్ ను రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్ - డా"జగనన్న వాక్ వే ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు జోగి రమేష్, ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్ జగనన్న ప్రతి ఇంటికి సంక్షేమ అందిస్తుంటే.. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగనన్న పట్టణాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారు.. ఈ నాలుగున్నరేళ్లలో నందిగామ పట్టణ అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుదే అని జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. మురుగునీరు పారే డ్రైనేజీన రాష్ట్రం లోనూ ఎక్కడా లేనివిధంగా అద్భుత ఆలోచనతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సహకారంతో "వాక్ వే" గా తీర్చిదిద్దిన ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా, కమిషనర్ డాక్టర్ జయరాం, కౌన్సిలర్ యాకూబ్ అలీలను ప్రత్యేకంగా మంత్రి జోగి రమేష్ అభినందించారు. మంత్రిగా ఉన్న నేనే సి.ఎస్.ఆర్. నిధులను తీసుకురాలేదు నిధులను ఎలా తీసుకురావాలో ఎక్కడ తీసుకురావాలోఎలా అభివృద్ధి చేయాలో అనే విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి అని మంత్రి అన్నారు.

పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి ఫంక్షన్ హాల్ గా ఉండాలన్నదే లక్ష్యంతో బాబు జగజ్జీవన్ రామ్ భవన్ ను తీర్చిదిద్దాం అతి త్వరలోనే ముస్లిం షాది ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం.. ఇప్పటికే మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు ప్రతిపాదనలు వెళ్లాయి అని ఎమ్మెల్యే అన్నారు. నందిగామ పట్టణంలో రూ.20 కోట్లతో డ్రైనేజీలు నిర్మాణం, సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ప్రాధాన్యమిస్తూ పనిచేస్తున్నాం.. జగనన్న ప్రభుత్వం ద్వారా అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా, విద్యా దీవెన, విద్యా కానుక, చేనేత నేస్తం, రైతు భరోసా, చేదోడు ఇలా పలు పథకాల ద్వారా ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు మేలు జరుగుతుంది అని ఎమ్మెల్సీ అన్నారు. అనంతరం మంత్రి జోగి రమేష్‌ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభానుని శాలువాలతో ఎమ్మెల్యే సత్కరించారు సి.యస్.ఆర్. నిధులతో ఓపెన్ జిమ్ ను ఏర్పాటుచేసిన దుబాయ్ కరిముల్లా ను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, కమిషనర్ జయరాం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల చొరవతోనే దళితుడి పాక తొలగింపు




**గుడివాడ, మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకుల చొరవతోనే దళితుడి పాక తొలగించారని సీపీఎం నాయకులు ఆర్సీపీ రెడ్డి, బీఎస్పీ గుడివాడ నియోజకవర్గ ఇంఛార్జి దారం కరుణాకర్ ఆరోపించారు. ఈ విషయమై వారు గుడివాడ సీపీఎం కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. నందివాడ మండలం జొన్నపాడు గ్రామానికి చెందిన దారా ఆనందరావు కౌలుకు భూమి సాగు చేయటంతో నష్టాల బారినపడి అప్పులపాలయ్యా డన్నారు. తనకున్న స్థలాన్ని అమ్ముకుని అప్పులు తీర్చుకోవడం జరిగిందని చెప్పారు. ఆ సందర్భంలో అతనికి వేరే గత్యంతరం లేక ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో పాక వేసుకోవటం జరిగిందన్నారు. ఈపాక వేసుకోవడం గ్రామంలోని వైసీపీ నాయకులకు ఇష్టం లేదని,అందుకే అతని పాక పీకటానికి ప్రభుత్వ అధికారుల ద్వారా విశ్వ ప్రయత్నాలు చేస్తూవచ్చారన్నారు. అధికారుల ద్వారా అక్రమంగా తొలగించడానికి నోటీసులు ఇప్పించి పాక తొలగించారని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం అతని కుటుంబం ఇప్పుడు బజార్లో పడిందని, రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చారని గొప్పలు చెప్పడమే కానీ ఒక దళితుడికి ఇళ్ల స్థలం కూడా ఇవ్వలేని పరిస్థితి జొన్నపాడులో ఉందంటే ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి లేదని విమర్శించారు. తమది దళితుల ప్రభుత్వమని గొప్పలు చెబుతున్న జగన్మోహన రెడ్డి, ఆపార్టీ నాయకులకు దారా ఆనందరావు కుటుంబం కన్పించడం లేదా అని ప్రశ్నించారు. గ్రామంలో మంచినీటి చెరువుని అధికార వైసీపీ బడా నేతలు ఆక్రమించి భవంతులు కడితే కళ్ళకు కన్పించడం లేదా అని ఆగ్రహించారు. వైసీపీ పార్టీ, ఆపార్టీ నేతల అంకన్నగూడెం విషయంలో ఈవిధమైన దుర్మార్గపు వైఖరినే అవలంభించారన్నారు. దళితులు ఈ విషయాన్ని గుర్తెరిగి వారికి బుద్దిచెప్పకపోతే తీవ్రంగా నష్టపోతారని సూచించారు. ఈ సమీక్షలో నీలం మురళీకృష్ణా రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ప్రోస్తేటిక్స్, ఆర్థోటిక్స్ సెంటర్ ఏర్పాటుకు అవగాహనా ఒప్పందం



తుళ్లూరు మేజర్ న్యూస్ : రీసెర్చ్ ప్రాజెక్ట్ కోసం రూ.52 లక్షలు నిధులు ఇవ్వనున్న బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్ విఐటి - ఏపివిశ్వ విద్యాలయంలోని విఐటి - ఏపి టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ ఫౌండేషన్ మరియు బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్ మధ్య ప్రోస్తేటిక్స్, ఆర్థోటిక్స్ సెంటర్ ఏర్పాటుకు అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ అవగాహనా ఒప్పందం ప్రకారం విఐటి - ఏపి విశ్వవిద్యాలయంలో మానవులు మరియు జంతువుల ప్రోస్తేటిక్స్, ఆర్థోటిక్స్ (POHA) కోసం సెంటర్‌ను ఏర్పాటుచేసి దాని ద్వారా యువకులు/వృద్ధుల కోసం SSW ప్రమాణాల ఆధారిత ట్రాన్స్-టిబియల్/ట్రాన్స్-ఫెమోరల్ రీజెనరేటివ్ ఎఫర్ట్ అసిస్టెవ్ ప్రోస్థెసిస్ యొక్క డిజైన్, డెవలప్‌మెంట్, ఫ్యాబ్రికేషన్ లపై పరిశోధ నలు చెయ్యనున్నారు. తద్వారా చవకైన నుమాటిక్ నియంత్రణ బయోమిమెటిక్ ఆర్టిక్యులేటెడ్ పాసివ్ ప్రొస్తెటిక్ స్ప్రింగ్-లోడెడ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియచేసా రు. ఈ పరిశోధనలకు గాను బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్ (BIF) 52 లక్షల ఆర్థిక సహాయం చేయనుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో బ్యామె ర్క్ ఇండియా ఫౌండేషన్ (BIF) అధ్యక్షుడు ఆర్. బాలచంద్రన్ మరియు విఐటి - ఏపి టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ ఫౌండేషన్ డైరెక్టర్ బి. నాగార్జున పాల్గొని అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ సాంకేతికత మరియు సామాజిక ఆధారిత పరిశోధన రంగాలలో విశ్వవిద్యాలయం యొక్క పాత్రను తెలియచేసారు. జీవన పరిస్థితులను మెరుగుపరిచే సాంకేతిక అభివృద్ధి ప్రయోజనాలను వెనుకబడిన ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. బాలచంద్రన్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వికలాంగులకు ఉపయోగపడే పరికరాల పరిశోధనలతో పాటు వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందటానికి నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యంగా కృషి చేస్తుందని మరియు మహిళా సాధికారత, పిల్లల ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత వంటి రంగాలలో కూడా బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని తెలియచేసారు. ఈ ప్రాజెక్టు పురోగతికి సహకారం అందించిన డా॥ పి ఎస్ రామ శ్రీకాంత్ మరియు డా॥ ఎస్ వి.కోటారెడ్డిలకు అభినందనలు తెలియచేసారు. ఈ అవగాహనా ఒప్పంద కార్యక్రమంలో శ్రీమతి సబితా బాలచంద్రన్ (ట్రస్టీ - బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్), వి . పరమేశ్వరన్ (ట్రస్టీ - బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్), జోసెఫ్ కురువిల్లా (జనరల్ మేనేజర్ బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్), కె. వి. వినయరాజన్ (హెడ్ - సామాజిక కార్యక్రమాలు, బ్యామెర్క్ ఇండియా ఫౌండేషన్) డా॥ ఎం. జగదీష్ చంద్ర (రిజిస్ట్రార్-విఐటి - ఏపి విశ్వవిద్యాలయం) , డా॥ అమీత్ చవాన్ (డైరెక్టర్ IIEC) డా॥ పి ఎస్ రామ శ్రీకాంత్ (డైరెక్టర్ RAAC) డా॥ పంకజ్ తాంబే (డీన్, SMEC) సాయి కిరణ్ (సి.ఎఫ్.ఓ చంద్రశేఖర్, (ఎస్.పి.ఓ), టి. పవన్ రాహుల్ (రీసెర్చ్ స్కాలర్) తదితరులు పాల్గొన్నారు.

## కాకాని శివాలయములో సంక్రాంతి సంబరాలు



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకానిలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు కమీషనరు ఆదేశములతో ఆలయ ప్రాంగణములలో తెలుగు సాంప్రదాయ వాతావరణము ప్రతి బింబించు విధముగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవముగా నిర్వహించు కార్యక్రమములో భాగముగా ది.14.01.2024 భోగి మరియు ది.15.01.2024 న రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసినట్లు దేవస్థాన సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు తెలిపారు. ది.14.01. 2024 ఆదివారము భోగి పర్వదినమున ఉదయం గం.9.00లకు గోపూజ, గం.10.00లకు మహిళలచే ఆలయ ప్రాంగణములో పొంగళ్ళు పొంగించుట తదుపరి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు గంగిరెద్దులు, హరిదాసులు, ప్రత్యేక సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో ఉత్సవము నిర్వహించబడును. ఆదే రోజు సాయంత్రం గం.4.00లకు చిన్నారులకు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజాధికములు నిర్వహించిన అనంతరము శ్రీ స్వామి వారి ఆశీస్సులతో భోగి పండ్లు పోయబడును. అనంతరము భక్తులకు ప్రసాద వితరణ జరుగును. ది.15.01.2024 సంక్రాంతి పర్వదినము సోమవారము ఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టి పడే విధముగా ఎడ్లబండ్లు, కొమ్ముదాసర్లు, కోలాటము, జంగం దేవరులు మరియు ప్రత్యేక సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో ఉత్సవము నిర్వహించబడును. ఆదే రోజు సాయంత్రం గం.3.00ల నుండి ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని దేవస్థాన సహాయకమీషనరు శ్యన్. శ్రీనివాసరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు తెలిపారు.

# అణగారిన వర్గాల అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చా - తెనాలి శ్రావణ్

తుళ్లూరు మేజర్ న్యూస్ : అనగారిన వర్గాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఉన్నత మైన ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని గుంటూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం తుళ్లూరు మండలం వెంకట పాలెం గ్రామంలో చేకుర్తి రవి దళిత జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభకు దళిత జేఏసీ నేత గద్దం మార్టిన్ అధ్యక్షులు వహించారు ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలను చవి చూసి బలహీన వర్గాల కోసం భారత రాజ్యాంగాన్ని లిఖించాలని దానిని ఆదర్శంగా తీసుకొని దళిత బడుగు బలహీన వర్గాలకు తన వంతుగా సాయం చేద్దామని లక్ష్యంతో టిడిపి పార్టీలోకి వచ్చామని అన్నారు ఆ దిశగానే అమరావతి రాజధాని నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించామని తెలిపారు ప్రధానంగా 41 జీవో ద్వారా అసైన్డ్ లంక చెరువు పోరంబాకు భూముల వారికి రిజిస్ట్రేషన్ హక్కును కల్పించే చట్టాన్ని తీసుకువచ్చి వారికి న్యాయం చేశామని తెలిపారు రాజకీయాలకతీతంగా ప్రజా రాజధానిలో దళితులకు స్థానం కల్పించే విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు మన ప్రాంతం మనం మన భవిష్యత్ తరాలు అభివృద్ధి చెందాలని ఆ దిశగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఆలోచన చేయాల్సిన అవసరం



ఉందని శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు సంచులతో వస్తారు విజ్ఞతతో ఓటెయ్యండి... రాబోయే ఎన్నికలలో ఆర్థికంగా బలమైన వారిని ఎన్నికల బరిలో వైసీపీ పార్టీ తీసుకొస్తుందని సంచులతో వస్తారని ఈ ప్రాంతానికి అన్యాయం తలపెట్టే వారికి ఓటు వేయొద్దని అన్నారు ఈ ప్రాంతాన్ని నాశనం చేసి మన భవిష్యత్ తరాలను మన బిడ్డలను అధోగతి పాలు చేసే పార్టీలకు ఓట్లు ఎలా వేస్తారో విజ్ఞతతో ఆలోచించాలని అని అన్నారు సామాజిక న్యాయం అని చెప్పుకునే అధికార పార్టీ దళిత వర్గాల మీద అణగారిన వర్గాల మీద ఎన్నో దాడులు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు ముఖ్యమంత్రి హోదాలో ఎన్నో అరాచకాలు చేశారని ప్రాంతీయ విభేదాలు సృష్టించారని అదే కోణంలో మూడు రాజధానులు విషయాన్ని తీసుకొచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు మూడు రాజధానుల శిబిరంలో ఈ ప్రాంతానికి చెందిన వారు ఒక్కరు కూడా పాల్గొనడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందని శ్రావణ్ కుమార్ తెలిపారు హోం మంత్రిగా సుచరిత ఉన్న సమయంలో అణగారిన వర్గాలపై దాడులు చేస్తే పన్నెత్తి ఒక మాట కూడా మాట్లాడా లేకపోవడం దురదృష్టకర మన్నారు అయినా కూడా మంత్రి వర్గ విస్తరణలో మంత్రి కోల్పోయిన ఒకే ఒక వ్యక్తి దళితురాలు అవటం దురదృష్టకరమని తెలిపారు ఈ విషయాలన్నీ ప్రతి ఒక్కరూ గమనించుకొని ఎవరైతే బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు న్యాయం చేస్తారో ఆలోచించాల్సిన అవసరం ఉందని శ్రావణ్ చెప్పారు రాజధాని అమరావతిగా ఏర్పడిన సమయంలో దళిత జాతి కోసం అనగానే వర్గాల కోసం పేదల కోసం కూలీల కోసం ఎన్నో విధాలుగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి ప్రతి విషయాన్ని కూలంకుషంగా చర్చించి వారికి న్యాయం చేసే విధంగా ప్రణాళిక లు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు భవిష్యత్తు గుర్తుంచుకొని మరోసారి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని మీ అండ దండలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు సహాయ సహకారాలు అందించాలని శ్రవణ్ కుమార్ కోరారు ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ నేతలు చిలకా బసవయ్య అంకం సువర్ణకమల వలపర్ల జ్ఞానానందం జొన్నకూటి ఏడుకొండలు ఐ టి డి పి అధ్యక్షులు తల తోటి సురేంద్ర పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొని ప్రసంగించారు

## వివిఐటి విద్యార్థుల జాతిసమైక్యతా నడక "దర్గా టు దుర్గా"



పెదకాకాని మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల విద్యార్థులు 13వ జాతిసమైక్యత నడక "దర్గా టు దుర్గా"ను నిర్వహించారు. గుంటూరు నగరములోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా వద్ద వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, గుంటూరు శారద మఠం దర్మాత్మ ప్రాణమాతాజీ ఈ సమైక్యతా నడకను ప్రారంభించారు. గుంటూరులోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా నుండి జైన్ టెంపుల్, డొంకా నగర్ చర్చి మీదుగా విజయవాడ దుర్గ గుడి వరకు 33 కి.మీ. మేర సాగిన ఈనడకలో కళాశాలకు చెందిన రెండు వేల మంది విద్యార్థిని విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి విభాగాల క్యాడెట్స్ పాల్గొన్నారు. కళాశాలకు చెందిన అధ్యాపకేతర సభ్యుడు సంబూరి మణికుమార్ సుభాష్ చంద్రబోస్ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మార్గమధ్యములోని దేవాలయాలు, చర్చిలలో విద్యార్థులు ప్రత్యేక పూజ, ప్రార్థన కార్యక్రమాలలో పాల్గొన్నారు. కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నదని అన్నారు. విద్యార్థులలో ఐక్యమత్యం పెంపొందించి సమైక్యత చాటేందుకు ఈనడక దోహదపడుతుందని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియపరచేలా విద్యార్థులకు ఈ నడక తోడ్పడుతున్నదని అన్నారు. యువత దేశం పట్ల భక్తి భావంతో మెలగాలని వివేకనందుని స్ఫూర్తితో లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. శారదామఠం దర్మాత్మ ప్రాణమాతాజీ మాట్లాడుతూ భారతదేశం యువత స్వామీ వివేకానంద జీవిత విశేషాలు తెలుసుకోవాలని అన్నారు. ఆయన మాటలు యువతలో స్ఫూర్తిని కలిగిస్తాయనీ, జీవితంలో ఎప్పుడు ముందుకు వెళ్తుఉండాలని విద్యార్థులకు సూచించారు. లక్ష్యం చేరేవరకూ విశ్రమించకుండా పోరాడలన్న స్వామి వివేకానంద మాటలను ఆచరణలో చూపాలని కోరారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి మహదేవ్, జాయింట్ సెక్రటరీ మామిళ్లపల్లి శ్రీకృష్ణ, ప్రిన్సిపల్ డా॥ వై. మల్లిఖార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డా॥ కె.గిరిబాబు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# లయోలాలో సంక్రాంతి సంబరాలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు నల్లపాడు రోడ్డులోని లయోలా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా రంగవల్లులు, భోగి మంటలు, పులి వేషధారణలు, తప్పట్లు, కోలాటం, కోడి పందాలు, బుర్రకథలు, భోగి పళ్ళు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ పి.అంతోని, ప్రిన్సిపాల్ ఫాదర్ బి.సురేష్ కుమార్, ఫాదర్ మరియ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

## సోషల్ వెల్ఫేర్ పార్ట్ టైం టీచర్స్ కు మంత్రి హామీ

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ డాక్టర్ ఎం నాగార్జున గారిని అంబేద్కర్ గురుకులం పార్ట్ టైం అసోసియేషన్ నవీన్ ఆధ్వర్యంలో పార్ట్ టైం టీచర్ల సమస్యల గురించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఇందులో భాగంగా మంత్రిగారు మీ విషయం గురించి సీఎం గారు సానుకూలంగా ఉన్నారని మీకు న్యాయం జరుగుతుంది అని ప్రతి సమస్య బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మీటింగ్ లో డిస్కస్ చేసి న్యాయం చేస్తామని మంత్రి మేరుగా నాగార్జున హామీ ఇవ్వడం జరిగింది, మంత్రి మేరుగా నాగార్జున గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల అసోసియేషన్ Regd62of2022 ప్రెసిడెంట్ నవీన్ చిత్తూరు జిల్లా పార్ట్ టైం ఉపాధ్యాయులు భూదేవి ప్రభావతి, విజయలక్ష్మి పాల్గొనడం జరిగింది.

## క్షయవ్యాధి అనుమానితులకు పరీక్షలు



కొల్లిపర,మేజర్ న్యూస్: కొలకలూరు పిహెచ్సి పరిధిలోని అత్తోట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం నిర్వహించి క్షయవ్యాధిపై అవగాహన కల్పించి క్షయవ్యాధి అనుమానితులకు పరీక్షలు చేసి తెనాలి జిల్లా వైద్యశాలకు రిఫరల్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి,ఎండిఓ విజయలక్ష్మీ,వైద్యులు డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ దిలీప్, ఎంపిహెచ్ఈఓ వెంకటరెడ్డి, పిహెచ్ఎన్ పద్మశ్రీ,హెచ్వి కె.లక్ష్మీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజార్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర పర్యాటక మంత్రిని కలిసిన కలెక్టర్



గుంటూరు, మేజర్ న్యూస్ : శుక్రవారం మధ్యాహ్నం గుంటూరుకు విచ్చేసిన కేంద్ర సాంస్కృతిక , పర్యాటక మరియు నార్త్ ఈస్ట్రన్ రీజియన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ , గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ రామకృష్ణ , గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీకర్ లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

## మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం



తాడికొండ మేజర్ న్యూస్: ఫిరంగిపురంలో చిట్ట ఈశ్వర సాయి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా ప్రారంభించారు తొలుత ఈశ్వర సాయి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి జడ్పిటిసి కత్తిరేనమ్మ చిట్ట అంజిరెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# సీఎం గారు మాకు అపాయింట్మెంట్ ఇవ్వండి - మందా కృష్ణ మాదిగ

గుంటూరు, మేజర్ న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం జనవరి 17న సుప్రీంకోర్టులో విచారణకు వస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్షాన సానుకూలంగా స్పందించాలని, మంద కృష్ణ మాదిగ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి లేఖ రాశారు. అలాగే ఈ విషయంపై మాట్లాడేందుకు ముఖ్యమంత్రి అపాయింట్ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు జగన్కు బహిరంగ లేఖ రాశారు. జనవరి 17 న సుప్రీంకోర్టులో విచారణకు వస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్షాన సానుకూలంగా స్పందించాలని, కోరారు. అలాగే ఒక సీనియర్ న్యాయవాదిని కూడా ప్రభుత్వం తరఫున నియమించాలని, చట్టసభల్లో మాదిగలకు,రెల్లిలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండేలా తమరు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ. SC రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా (1994-2024) ఉద్యమం నడుస్తోందని లేఖలో వివరించారు.. రాష్ట్రంలో ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ అమలు వల్ల దశాబ్దాలుగా తీవ్రంగా నష్టపోతున్నా. మనీ మంద కృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు మాదిగలకు, రెల్లిలకు, ఉప కులాలకు తమ జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్ల ఫలాలు అందాలనేదే మా ఆకాంక్ష తప్ప మేం ఎవరికి వ్యతిరేకం కాదనీ మంద కృష్ణ చెప్పారు. . ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఈ పోరాటానికి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి మొదలు తమరు కూడా మద్దతు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. అందులో భాగంగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఏడుగురు జడ్జీలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 17న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని విచారణకు తీసుకుంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్షాన సుప్రీంకోర్టులో SC వర్గీకరణకు అనుకూలంగా స్పందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో ఒక సీనియర్ లాయర్ ను కూడా ప్రభుత్వం నియమించాలని మాదిగ, రెల్లి, ఉపకులాల పక్షాన తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు, పార్లమెంట్ కు అతిత్వరలో ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మాదిగలకు,రెల్లి కులాలకు తగు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండేలా తమరు సహకరించాలని వారి జనాభాకు తగ్గట్టుగా మాదిగలకు, రెల్లిలకు సీట్లు కేటాయించాలని ప్రత్యేకంగా కోరడం కోసం తమరిని కలవాలని భావిస్తున్నాం. ముఖ్యమంత్రిగా తమరు ఎంతో బిజీగా ఉంటారు. అయినప్పటికీ మాకు ఒక 10 నిమిషాల సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు మా విజ్ఞప్తిని పెద్దమనసుతో అంగీకరించి సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నామని. మంద కృష్ణ మాదిగ కోరారు.

# అభివృద్ధి పనుల కోసం కిషన్ రెడ్డిని కలిసిన మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్.ఓ.బి.లు, ఆర్.యు.బి.ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం తరుపున సహకరించాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, కేంద్ర సాంస్కృతిక,పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డి గారిని కోరారు. శుక్రవారం గుంటూరు విశాఖపట్నం, నర్సాపూర్ నుండి హుబ్లి మరియు రేణిగుంట నుండి నంద్యాల వరకు నూతన రైల్వే సర్వీస్ లను ప్రారంభించటకు వచ్చిన మంత్రిగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు బోకేతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో రోజు రోజుకి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, అందుకు తగిన విధంగా నగర పాలక సంస్థ రోడ్ల విస్తరణ చేపట్టిందన్నారు. అలాగే ట్రాఫిక్ రద్దీ తగ్గాలి అంటే రైల్వే లైన్ల వద్ద ఆర్.ఓ.బి.లు లేదా ఆర్.యు.బి.ల నిర్మాణం చేపట్టాలన్నారు. శంకర్ విలాస్ ఆర్.ఓ.బి., శ్యామల నగర్ ఆర్.యు.బి.ల నెహ్రూ నగర్, సంజీవయ్య నగర్, గడ్డిపాడు రైల్వే లైన్ల వద్ద ఆర్.ఓ.బి.లు, ఆర్.యు.బి.ల నిర్మాణాలకు డి.పి.ఆర్.లను ఇప్పటికే నగర పాలక సంస్థ సిద్దం చేసిందన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కు పరిష్కారంగా ఆర్.ఓ.బి., ఆర్.యు.బి.లు ఎంతో కీలకం కనుక వెంటనే వాటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి గారు నగరంలో ఆర్.ఓ.బి లు మరియు ఆర్.యు.బి ల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# బీసీల సమస్యలపై స్పందించని బీసీ ప్రజా ప్రతినిధులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు

మంగళగిరి మేజర్ న్యూస్: బీసీల సమస్యలపై స్పందించని బిసి ప్రజా ప్రతినిధులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోనికి వచ్చి 74 సంవత్సరాలు గడిచిపోయింది అని పౌరులందరికీ ఆర్టికల్ 21 వ్యక్తిగత స్వేచ్ఛతో జీవించే హక్కు కల్పించిందని చెప్పారు. 17 ద్వారా అంటరానితనం నిషేధించబడిందని దేశ కుల రహిత సమాజంగా రూపాంతరం చెంది పౌరుల మధ్య సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు తొలగించుటకు రాజ్యాంగ అంతిమ లక్ష్యంగా నిర్దేశించారని స్పష్టం చేశారు. వివిధ కుల సంఘ నాయకులు కులాన్ని అడ్డుపెట్టుకొని వివిధ పార్టీలలో సీట్లు తెచ్చుకొని




ఎన్నికలలో గెలిచిన అనంతరం కుల సంఘాలను విస్మరిస్తూ తమ మనుగడకు పెరుగుదలకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి విధానం కుల సంఘాలను నిలువునా మోసం చేయటమేనని మండిపడ్డారు. కొందరు సంఘాలను పెట్టి రాజ్యాధికారం కొరకు ఆయా పార్టీలకు తొత్తులుగా వ్యవహరించి నైతిక హక్కును ఎవరిచ్చారని బీసీ సంఘాలు ఘోషిస్తున్న విషయాలు నిజం కాదా అని కేసన శంకరరావు నిలదీశారు. ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బీసీల అభ్యున్నతి కొరకు అహర్నిశలు పాటుపడుతున్న ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ప్రశ్నిస్తుందని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచి బీసీ సమస్యలపై ఏరోజైనా ప్రజాప్రతినిధులు మాట్లాడారా, బీసీల అభ్యున్నతి కొరకు మీరు నోరు మెదపరు అదేమిటంటే పార్టీల నియంత్రణకు లోబడి ప్రవర్తించాలని అంటుంటారు. రాబోయే ఎన్నికలలో బీసీలను విస్మరించే పార్టీలు కనుమరుగైపోతాయని కేశన శంకర్రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, కే శివరావు, ఉప్పాల రాజ్ కిరణ్, ఆలా శివాజీ, కాట్రుభనుంజయరావు, మంద్రు సత్యనారాయణ, తిరువీధుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఘనంగా సంక్రాంతి సంబరాలు



గుంటూరు, మేజర్ న్యూస్ : సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం గుంటూరు వెస్ట్ జనసేన సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో,జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మహిళా వింగ్ రీజనల్ కోఆర్డినేటర్ పార్వతి నాయుడు పర్యవేక్షణలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయ్యి, కన్సోలేషన్ బహుమతులు , టాప్ -3 విజేతలకు బహుమతులు అందజేసిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు..

# హామీలు గాలికి వదిలేసిన సీఎం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎపి యువతకు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ లన్నీ అధికారంలోకి రాగానే గాలికి వదిలేశారని యువతను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తామని పెట్టిన ఫిష్ ఆంధ్ర ఫినిష్ ఆంధ్ర అయిందని ఆడుదాం ఆంధ్రతో యువతను మరో మోసానికి సిద్ధం అవుతున్న జగన్ వలలో పడితే చివరకు అడుక్కుతిందాం ఆంధ్ర అవటం ఖాయమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ యువతకు జగన్ ఇచ్చిన అమలుకాని హామీలను గ్యాస్ బెలూన్ల పైన వ్రాసి వినూత్న రీతిలో గాలిలోకి వదిలారు. స్వామి వివేకాందన జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన తెలుగుదేశం పార్టీ పిలుపులో నిరుద్యోగుల పక్షాన పోరాటంలో భాగంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో కందుల రోడ్డులోని వైట్ హౌస్ అపార్ట్మెంట్ నుండి ప్రదర్శనగా వచ్చి తొలుత పట్టాభిపురం మెయిన్ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం గత ఎన్నికల్లో జగన్ ఎపి యువతకు ఇచ్చిన హామీలను విస్మరించి ముఖ్యమంత్రి గాలికి వదిలేశారని గతంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలయిన 2.36 లక్షల ఉద్యోగాలు భర్తీ , ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, ప్రత్యేక హోదాలతో పాటు మద్యపాన నిషేధం, పోలవరం పూర్తి, సీపీఎస్ రద్దు మొదలగు హామీలను గ్యాస్ బెలూన్ల పైన వ్రాసి గాలిలోకి వదిలేసి "జగన్ హామీలు నీటి బుడగలే అంటూ జగన్ హామీలు గాలికి 2024 లో జగన్ ఇంటికి" అను నినాదాలతో వినూత్న రీతిలో భారీ నిరసన చేపట్టారు. జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి రావటానికి అమలుకాని దొంగ హామిలు ఇచ్చి ఐదేళ్లు గడుస్తున్న ఇచ్చిన హామీలయిన 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ ,జాబు క్యాలెండర్, మెగాడిఎస్సి,పరిశ్రమల స్థాపన పెట్టుబడులు, ఉద్యోగాల విప్లవం,ఉపాధి పెట్టిన పరిశ్రమల్లో 75 శాతం స్థానిక యువతకు ఉద్యోగాల బిల్లు, ప్రభుత్వ పనుల్లో యువతకు భాగస్వామ్యం చేసి కాంట్రాక్టర్లుగా తీర్చిద్దటం, ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం,పోలవరం పూర్తి ,సిపిఎస్ రద్దు వంటి మొదలగు ఎన్నో హామీలను గాలికొదిలేశారని గుర్తు చేస్తూ ఆయా హామీలను గాలి బుడగల పైన వ్రాసి యువతకు చేసిన మోసాన్ని ఎత్తిచూపిస్తూ నిరసన తిరిగి గాలిలోకి వదిలేస్తున్నామన్నారు. యువతను ఎంట్రప్రెనర్లుగా తీర్చుదిద్దుతామని ఆర్భాటాలకు పోయి పెట్టిన ఫిష్ ఆంధ్ర కాస్త ఫినిష్ ఆంధ్ర అయిందని ప్రచార ఆర్భాటం కోసం ఆడుదాం ఆంధ్ర అని కాలం వెళ్లబుచ్చుతూ మళ్ళీ యువత మోసపోయి జగన్ ని నమ్మితే చివరకు అడుక్కుతిందాం ఆంధ్ర అవ్వటం ఖాయమని తెలిపారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారిని మోసం చేసిన విధంగానే నిరుద్యోగులను కూడా వంచించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఐదు జన వరిలు వచ్చి వెళ్లాయి కానీ ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల కాలేదని విమర్శించారు. రాష్ట్ర యువ శక్తిని, మేధస్సును వాలంటీర్ వ్యవస్థ దగ్గరే నిర్వీర్యం చేశాడని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగులు ఇచ్చే చారిత్రక తీర్పుకి జగన్ రెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగ బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువతని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు ఇవ్వకపోగా వారి జీవితాలను మధ్యలో ముంచేసి రాష్ట్ర భవిష్యత్తుని నాశనం చేస్తున్నాడు అని ఆడుదాం బ్రాండ్ అంబాసిడర్ గా నియమించబడిన అంబటి రాయుడు బాయ్ బాయ్ జగన్ అంటూ జగన్మోహన్ రెడ్డిని విడిచి వెళ్లిపోయాడు కాబట్టి ఆంధ్ర రాష్ట్రంలోని నిరుద్యోగులు రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి వీడ్కోలు పడకడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిది యనమల విజయ్ కిరణ్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చేశారని 2021 లో దేశవ్యాప్తంగా 7.50 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే అందులో రెండు లక్షల కిలోలు ఒక్క మన రాష్ట్రం నుండే దొరకడం, దేశంలో సుమారు 50% గంజాయి సరఫరా ఏపీ, ఒడిశాల నుంచి జరగడం నిజం కాదా అని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగ కల్పన చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం వల్ల భవిష్యత్తుపై నిరాశకు లోనైనా యువత మత్తు పదార్థాలకు బానిసలు గా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు 35 వ డివిజన్ కార్పొరేటర్ ఇరంటి వరప్రసాద్ బాబు,గుంటూరు జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు,జిల్లా ఉపాధ్యక్షులు కొల్లిమర్ల రాము, గుత్తికొండ కిరణ్, శేఖర్, అధికార ప్రతినిధి షేక్ షుకూర్,కార్యనిర్వాహక కార్యదర్సులు మన్నెం శ్రీనివాస్ రావు,పఠాన్ అథావుల్లా ఖాన్, కార్యదర్సులు వేమ విజయ్ కాంత్, ఈధర త్రినాద్,మాచవరపు దాసు, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వేముల ప్రేంచంద్, అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, గుంటూరు తూర్పు తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్సులు శ్రీపతి రామ్ బాబు,కరణం అనిల్,గుంటూరు పశ్చిమ కార్యనిర్వాహక కార్యదర్శి కోల మల్లికార్జున రావు,48వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు చెరుపల్లి నాగరాజు,రైతు నాయకులు నిమ్మగడ్డ రమేష్, టి ఎన్ టి యు సి జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతిష్,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు అద్యక్షులు తేళ్ళం శేఖర్ ,టీడీపీ నాయకులు కొల్లా నాగులు, షేక్ సుభాని, కేశవ్,ఓర్చు పర్వతాలు తెలుగు యువత నాయకులు షేక్ రఫీ,చిక్కాల శివరామ కృష్ణ, శేషాద్రి సాంబశివరావు ,శొంఠినేని అనిల్,గాలి ఉపేంద్ర,సన్నపు ఆదిత్య రెడ్డి ,షేక్ ఉమన్,బుల్లా కుమార్ బాబు,గోపి, బొర్రా అజిత్, తథితరులు పాల్గున్నారు.

# ప్రీమియర్ లీగ్-2లో హోరాహోరీగా తలపడుతున్న జట్లు



మంగళగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ప్రీమియర్ లీగ్ -2 క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్రీడాకారులు పోటీలు పడి బౌండరీల వర్షం కురిపించడంతో మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. మూడో రోజైన గురువారం ఉదయం నుంచి సాయంత్ర వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో యర్రబాలెం నారా లోకేష్ వర్సస్ థండర్స్ (తాడేపల్లి టౌన్ )మధ్య జరిగిన మ్యాచ్‌లో థండర్స్ జట్టు విజయం సాధించింది. జీటీ (చినకాకాని) వర్సస్ కొత్తపేట లెవెన్(మంగళగిరి టౌన్ )మధ్య జరిగిన మ్యాచ్‌లో కొత్తపేట లెవెన్ జట్టు గెలుపొందింది. ఆర్సీయం యూత్ (ఆత్మకూరు) వర్సెస్ పెనుమాక వారియర్స్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పెనుమాక వారియర్స్, ఫ్రెండ్స్ యూత్ నూతక్కి (ఆత్మకూరు) వర్సెస్ కేకే యూత్ (కొలనుకొండ)ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫ్రెండ్ యూత్ నూతక్కి జట్టు, ఉడా వారియర్స్ వర్సస్ డౌన్ గల్లీ యూత్ (మంగళగిరి 13 వ వార్డు) మధ్య జరిగిన మ్యాచ్‌లో డౌన్ గల్లీ యూత్, లెజెండ్స్ లెవెన్ వర్సెస్ మినీ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో లెజెండ్స్ లెవన్ జట్లు విజయం సాధించాయి. క్రీడాభిమానులు క్రికెట్ చూసేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పోటీలను తిలకించారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. పలువురు టీడీపీ నాయకులు పోటీలను పర్యవేక్షించారు.

# తటస్థ ప్రముఖులతో మర్యాదపూర్వకంగా కలిసిన నారా లోకేష్

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గంలోని తటస్థ ప్రముఖులతో యువ నేత నారా లోకేష్ శుక్రవారం మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో గల నల్ల బో తుల తిరుపతయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రోడ్లు డ్రైనేజీ తదితర సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకు వచ్చినట్లుగా తెలుస్తోంది .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు. కెసంనేని శ్రీ అనిత ,వాసిరెడ్డి శ్రీనివాసరావు కొప్పుల మధుబాబు ,ఇంటూరు శ్రీనివాసరావు, కేశంనెని వాసుబాబు ,అశోక్, తదితర లు పాల్గొన్నారు.



# విద్యుత్ అంతరాయం



తెనాలి,మేజర్ న్యూస్: శనివారం తెనాలి పట్టణం,రూరల్,పరిసర ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపిసిఎ డిసిఎల్ డిఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# ఆంధ్ర దర్శకనిర్మాతలకు మా-ఏపి 'ఆహ్వానం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రలో జన్మించిన దర్శకనిర్మాతలు కార్యాచరణ ప్రణాళికను రూపొందించవలసిందగా మా -ఎపి వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా విజ్ఞప్తి చేశారు. రూరల్ మండలం పెదరావూరులోని స్టూడియోలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో అధికశాతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిర్మాత దర్శకులు తాము నిర్మిస్తున్న చిత్రాల్లో కనీసం 20 శాతం ఏపిలో గల అందమైన లొకేషన్లలో చిత్రీకరించాల్సిందిగా ఆయన మనవి చేశారు. తద్వారా ఆంధ్రకు రెవెన్యూ రావడమే కాకుండా సినీ పరిశ్రమ క్రమేణా రాష్ట్రంలో ఊపొందుకునే అవకాశం ఉందన్నారు. అందమైన లొకేషన్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డా ఆంధ్ర రాష్ట్రంలో లంబసింగి,విశాఖపట్నం,అరకు లోయ, మారెడుమల్లి, గోదావరి తీరం,కోనసీమ,భవానీ ద్వీపం,కొండవీడు,లంకగ్రామాల పచ్చటి పొలాలు, అడవులదీవి,సూర్యలంక బీచ్, నిజాంపట్నం హార్బర్ ఇలా ఎన్నో అందమైన లొకేషన్లు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. పైగా ఆంధ్రలో చిత్రీకరిస్తే లొకేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని దిలీప్ రాజా వివరిస్తూ సబ్సిడీని పెంచవలసినదిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం కావ సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. తనకున్న చిత్తశుద్ధి గురించి చెపుతూ ప్రముఖ హాస్యనటుడు ఆలీ తో ఆయన దర్శకత్వం వహించిన ' పండుగాడి ఫోటో స్టూడియో ' సినిమా షూటింగ్ అంతా ఆంధ్ర ప్రదేశ్ లోనే తీసి చూపించానని చెప్పారు. ఆంధ్రపై అభిమాన ంతోనే వేరే రాష్ట్రాల్లో చిత్రీకరించడం లేదని స్పష్టం చేశారు. దీనివలన కెరీర్ కు కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ భరిస్తున్నానని దిలీప్ రాజా వివరించారు. తన విన్నపాన్ని ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన దర్శక నిర్మాతలు విజ్ఞతతో ఆలోచించ గలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# వైసీపీని ప్రజలు తరిమికొట్టే రోజు ఆసన్నమైంది



తెనాలిరూరల్,మేజర్ న్యూస్:దోచుకో దాచుకో అనే నినాదాన్ని మట్టి కరిపించేందుకే ఈ ప్రజాపాదయాత్ర చేపట్టామని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. నియోజకవర్గంలోని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేపట్టిన ప్రజాపాదయాత్ర శుక్రవారం ఐదో రోజు రూరల్ మండలం కొలకలూరుకు చేరుకుంది. తొలుత బీసీ కాలనీ మీదగా,దళితవాడ,బోస్ బొమ్మ సెంటర్, కళ్యాణ మండపం మీదగా సాగింది. ఈ సందర్భంగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలన ఆరంభం నుంచి గంజాయి,కల్తీ మద్యం,సింగిల్ నెంబర్ లాటరీ, కోడి పందేలు,క్లబ్ లు ఏర్పాటు చేసి యువత తప్పుదోవ పట్టిస్తు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అందుకే మీ సమయం ఆసన్నమైందని ఇప్పటివరకు ప్రజలతో మీరు ఆదుకున్నారని ఇక నుంచి ప్రజలు మీతో ఆడతారన్నారు. కొలకలూరు దళితవాడకు మీరేం చేశారో చెప్పాలన్నారు. డయేరియా వచ్చి 150 మంది అస్వస్థతకు గురవ్వగా ఇప్పటివరకు వాటర్ ట్యాంక్ నిర్మించలేకపోయారన్నారు. ఈ దళితవాడలో ఏమైన అభివృద్ధి ఉందంటే అది మా ప్రభుత్వంలో జరిగిన అభివృద్దేనన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తాం



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో నియోజక వర్గం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ గుడపాటి శ్రీనివాస్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు గారు, నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ గారు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టామని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు రాష్ట్ర రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ అరాచక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ని గద్దె దింపడానికి కలిసి కట్టుగా పనిచేయాలని బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లతో ప్రజల్లో చైతన్య వచ్చిందని ఇంకా ఎన్నికలకు 100 రోజులే మిగిలి ఉంది అని ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ప్రతి రోజు డివిజన్ లలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి ని సంక్షేమ పథకాలు వివరించి రాబోయే రోజుల్లో విజయమే లక్ష్యం గా పని చేయాలని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ కార్పొరేటర్లు భారతి, సమత, అశోక్ మరియు యర్రగొపు నాగేశ్వరావు, శ్రీను నాయక్, %ంజూ% జదా, విజయలక్ష్మి, పద్మావతి, వేములకొండ శ్రీను, సౌపాటి రత్నం, జమీర్, మురళి, సురే శ్రీను, వాణి మహం కాలి నరసింహారావు, షేక్ ఖరీముల్లా, వెంకటరమణ, వాణి తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన్‌లో పల్లెవించిన సంక్రాంతి



చేబ్రోలు, మేజర్ న్యూస్ : సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య విద్యార్థులతో మాట్లా డుతూ సంక్రాంతి అంటేనే రైతుల పండుగని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయ తను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ఈ సమయంలో రైతు లోకం పంట చేతికొచ్చిన ఆనందంలో ఉంటుందని చెప్పారు. సంక్రాంతి పర్వదినాల్లో పల్లెటూళ్లు ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉంటా యని చెప్పారు. రకరకాల జానపద వినోద కళాకారులు, పగటివేషధారులు ఈ పండుగ సమయంలో పల్లెల్లో వినోదాన్ని పంచుతారని తెలిపారు. ఎడ్ల పందేలు, కోడి పందేలు, రంగవ ల్లులు, గొబ్బెమ్మలు.. ఇలా సంక్రాంతి అంటేనే సరదాల పండుగ అని చెప్పారు. తమ విద్యాసంస్థల్లో ఏటా అన్ని పండుగలను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ ని చెప్పారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రతి విషయాన్ని వినూత్నంగా ఆలోచించాలని పేర్కొన్నా రు. పాత పద్ధతులను గుడ్డిగా అనుసరించకుండా సొంత దారులు వెతకాలని విద్యార్థులకు సూచిం చారు. కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణం సంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాం గణం కొత్త కళను సంతరించుకుంది. విద్యార్థులు గోమాతను పూజించారు. పొంగళ్లు పొంగించారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. చెరుకుగడలు అల్లారు. రంగురంగుల ముగ్గులు వేశారు. భోగి మంటలు వేశారు. సంక్రాంతి పాటలు పాడారు. సంక్రాంతి విశిష్టతను తెలిపేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువులు ఏర్పాటుచే శారు. హరిదాసు సంకీర్తనలు వినిపించాడు. పిండి వంటలు వండారు. డోలు, సన్నాయిలతో వినోద బృందం కనువిందు చేసింది. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రథం ముగ్గులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశా రు. ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## చేనేత మహిళలకు ఏడో విడత నూలువడికే రాట్నాల పంపిణీ




మంగళగిరి, మేజర్ న్యూస్: చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఏడో విడతలో మంగళగిరి రూరల్ మండలంలోని ఆత్మకూరు, నవులూరు గ్రామా లు, మంగళగిరి పట్టణంలోని టిడ్కో, పాతమంగళగిరి, 5, 6, 8, 9, 17, 19, 20, 24, 26, వార్డులకు చెందిన 109 మంది చేనేత మహిళలకు శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్‌లో చేనేత కమిటీ నాయకులైన నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'చేనేతకు చేయూత' పేరుతో నిరుపేద చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాల పంపిణీ చేస్తూ వారి భవితకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆధునాతన రాట్నాలను అందించడంతో చేనేత కార్మికులకు శ్రమ సగానికి తగ్గటంతో పాటు రెట్టింపు ఆదాయం పొందే అవకాశం కలుగుతుందన్నారు. నారా లోకేష్ కులమతాలకు అతీతంగా 27 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నారా లోకేష్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించు కున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగా చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ వాణిజ్య విభాగపు అధ్యక్షులు మాజేటి సూర్యగోపాల కృష్ణ శ్రేష్ఠి, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, ఊట్ల శ్రీమన్నారాయణ, మున్నంగి శివశేషయ్య, గుంటూరు పార్లమెంట్ పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, నందం బాబు రావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభానీ, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, గుంటి నాగ రాజు, విన్నకోట శ్రీనివాసరావు, పెండెం శివరామకృష్ణ, మంద్రు రాము, నవులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు జొన్నాదుల వెంకట రామాంజనేయులు, అత్తులూరి నాగేశ్వరరావు, గొట్టుముక్కల సుబ్బారావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, చెల్లూరి వీర వెంకట సత్యనారాయణ, తాటిచర్ల వీరన్న, దామర్ల బిక్షరావు, బొట్రా నాగేశ్వర రావు, గంజీ చంద్రశేఖర్ రావు, వెలుగోటి అన్నపూర్ణమ్మ, బట్టు సాయిబాబు, బిట్రా నాగరాజు, తోట శ్రీను బాబు, పందిరి వెంకటనాయణ, అందె ప్రసాద్, బూదాటి శ్రీను, వల్లేపు బాలయ్య, పందిరి వెంకన్న బాబు, పల్లా శంకరరావు, దామర్ల కుషాల్ కుమార్ పాల్గొన్నారు.






## నిర్మాణ రంగానికి నమ్మకమైన సేవలు అందించాలి



గుంటూరు, మేజర్ న్యూస్: నిర్మాణ రంగానికి సంబంధించి నమ్మకమైన, నాణ్యవంతమైన సేవలు అందించాలని అప్పుడే యజమానుల వద్ద తగిన గుర్తింపు వస్తుందని లైసెన్సుడు ఇంజనీరింగ్ అసోసియేషన్ చైర్మన్, ప్రెసిడెంట్ పరమహంస, దాసరి నాగ శ్రీనివాసరావు లు సూచించారు. గుంటూరు నగరం అరండల్ పేటలోని టమాటోస్ హోటల్లో శుక్రవారం రాత్రి "టర్న్ కీ" పేరుతో నిర్మాణ రంగానికి సంబంధించిన మెటీరియల్స్ అందించే వివిధ విభాగాల బృందం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిలిచిన వెంటనే వచ్చి తమ విభాగానికి సేవలు అందించాలని కోరారు. కార్యదర్శి కృష్ణ కాంత్, ఉపాధ్యక్షులు తిరుమల శెట్టి సుధీర్ర్ కుమార్ లు మాట్లాడుతూ నిర్మాణం చేపట్టే యజమాని నుంచి ఎప్పుడు ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. అనంతరం అతిధులను 'టర్న్ కీ ' సత్కరించారు. సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిధులను దుర్వినియోగం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం





**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గంలోని వైసీపీ ప్రభుత్వ సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో సరియైన అభివృద్ధి చేయకుండా నిధులను వినియోగించకుండా ఉండడంపై బిజెపి నాయకులు నిరసన చేపట్టారు.నియోజకవర్గంలో నదీ ప్రవాహ ప్రాంతం ఉన్నప్పటికీ ఇసుక అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి ప్రభుత్వమే దోపిడీని ప్రోత్సహిస్తుందని అన్నారు.మున్సిపాలిటీలో ముఖ్యమైన త్రాగునీరు మురుగునీరు పారుదల చెత్త తరలింపు లాంటి వాటికి విధులు కేటాయించకుండా వైసీపీ కార్యకర్తలకు డబ్బులు వచ్చే విధంగా పనులు కేటాయింపు చేశారు. పొలాలలో రైతుల మధ్య ఘర్షణ జరిగే విధంగా రాళ్లు పాతుతూ ఆర్థిక లావాదేవీలు తో దిద్దుబాటు చర్యలు చేస్తున్నారని రైతులు తమ దృష్టికి తెస్తున్నారని అయినప్పటికీ పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని ఖండించారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మీడియా స్పోక్స్ పర్సన్ బండారు కేదార్నాథ్ శర్మ చిరుమామిళ్ల శ్రీనివాసరావు మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు కార్యదర్శి తుటారి కృష్ణ జిల్లా రైతు కిసాన్ అధ్యక్షుడు కొత్త సాంబశివరావు విశ్వకర్మ యోజన పథకం, కన్వీనర్ మునగంటి కామేశ్వరరావు, వందేమాతరం అశోక్, ముక్కపాటి నరసింహారావు, పర్సా వెంకటేశ్వరరావు, కటుకూరి సుందర్ రావు, బుర్ర వెంకట్రావు,ఎర్ర గొర్ల లక్ష్మణరావు చిట్టెం వెంకట్ నారాయణ కొత్త గోపీచంద్ చల్ల విశ్వేశ్వరరావు నెలకుదిటి కాశి తదితరులు పాల్గొన్నారు.

## పొర్లు దండాలు పెడుతూ అంగన్వాడీల నిరసన



**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:**రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె 32వ రోజు నందిగామలో కొనసాగుతునంది.ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలియజేస్తున్న నందిగామ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మేము డిమాండ్ చేసేది ఇప్పటికే 32 రోజుల నుంచి అంగన్వాడీలు సమ్మె చేస్తా ఉన్నారు. ఇంకా ఎక్కువ రోజులు పెంచకుండా తక్షణమే అంగన్వాడీలే అడిగినటువంటి డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకొని జీవో రూపంలో విడుదల చేసి సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం పరిష్కరించకపోతే అంగన్వాడీలు ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని చెప్పేసి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కోల్లి సరళ,సుజాత, మహాలక్ష్మి,వేణు, విజయ,పుల్లమ్మ,రాణి, వనిత,వాసవి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

### గుడివాడ 1టౌన్ సీఐ కె.ఇంద్ర శ్రీనివాస్.



**గుడివాడ, మేజర్ న్యూస్:** పండగొచ్చిందంటే చాలు మంది ఊర్లెళుతుంటారు, వీరంతా కొన్ని జాగర్తలు తప్పనిసరిగా తీసుకోవాలని గుడివాడ 1టౌన్ సీఐ కె. ఇంద్ర శ్రీనివాస్ సూచించారు. తాళం వేసిన ఇళ్లే టార్గెట్ గా దొంగలు చోరీలకు పాల్పడుతుంటారన్నారు. ఈ క్రమంలో సంక్రాంతికి ఊరెళుతున్న వారు ముఖ్యంగా సోషల్ మీడియాలో ఊరెళుతున్నట్లు పోస్టులు పెట్టొద్దన్నారు. ఊరెళ్లే ముందు సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడం మంచిదన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, విలువైన ఆభరణాలు డబ్బులు బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడమో, ఇళ్ళల్లోనే రహస్య ప్రదేశాల్లో దాచుకోవాలని సూచించారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం మెషన్ సెన్సార్ ను కూడా ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. కాలనీలు, తమ బజార్లలో గుర్తు తెలియని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం న్యూస్ పేపర్స్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా జాగ్రత్త పడలన్నారు. వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని 1టౌన్ సీఐ గుర్తుచేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన

**పెడన,మేజర్ న్యూస్ :** గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ముగిసిన అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు, వంశపారంపర్య ఆసాధులు దాసు లీల ప్రకాష్, పాలకమండలి తెలిపారు. ఈ మేరకు అన్నప్రసాదాలు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ముగిసిన నేపథ్యంలో శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 20,000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని పేర్కొన్నారు.

## కిడ్నీ బాధితులకు అండగా జనసైనికులు



**గన్నవరం, జనవరి 12, మేజర్ న్యూస్ :** బుద్దవరం గ్రా మంలో కర్నాటి పోతురాజు, వెంకటేశ్వరమ్మ ల కుమార్తె కర్నాటి నాగ ఆమణి రెండు కిడ్నీలు పూర్తిగా క్షీణించి అనారోగ్య పాలవటంతో తన కన్న తండ్రి ఒక కిడ్నీ ఇచ్చి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి గన్నవరం మండలం జనసేన పార్టీ మండల కమిటీ తరపు నుంచి 20,000/-ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పచ్చిపాల లక్ష్మణ రావు, జిల్లా కార్యదర్శి చిమట రవి వర్మ, రూరల్ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు, మండల ప్రధాన కార్యదర్శులు కొలవెన్నె నాని, దుంపల సంధ్యారాణి, కమిటీ సభ్యులు పల్లి కార్తీక్, రామరాజు, సిరాజ్, కోలా సతీష్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు పది లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వేగవంతంగా స్థానిక 20 వార్డులో చేస్తున్నామని మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగ కుమార్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆమె రోడ్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన పనులను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా నిర్మాణాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిల్ సభ్యురాలు కోసనం కరుణకుమారి సత్యనారాయణ, 18 వ వార్డు కౌన్సిల్ సభ్యులు కోమట్ల సుమప్రియ అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.



## వైసీపీ అవినీతిపై పోరాడండి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వైసిపి అవినీతిపై ప్రతి ఒక్కరూ పోరాడి రాష్ట్ర అభివృద్ధికి అడుగులు వేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అవినీతి వైసిపిపై దండయాత్ర చేసి నమ్మించి ముంచేసిన జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని, అవినీతి అనకొండగా మారిన జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపి అభివృద్ధికి పట్టిన గ్రహాన్ని విడిపించుకోవాలని జగన్మోహన్‌రెడ్డి పాలనలో విధ్వాంసం అరాచకం తప్ప ఏమీ లేదని కమీషన్‌ల కక్కుతితో రాష్ట్రం నుంచి కంపెనీలను తరిమేయడంతో యువతకు ఉద్యోగ కల్పన లేకుండా పోయిందని సైకో పోవాలి....సైకిల్ రావాలి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వైసిపి అవినీతి పాలన వివరిస్తూ యువతకు ఉద్యోగ కల్పన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని చాటి చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు పిలువుతో వెల్లువెత్తిన జనవాహినితో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకుపోతుందని తెలుగుదేశం పార్టీ సభలకు వచ్చే ప్రజలను చూసి తాడేపల్లి పిల్లి జగన్‌కు వణుకుడు మొదలైందన్నారు. జగన్ ఓటమి భయమే తెలుగుదేశం పార్టీ తొలి విజయం అని ఆశాభావం రాజా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసిన ఉమ్మడి పార్టీ విజయ దంకా మోగించడం ఖాయం అని వైసిపి అవినీతి అక్రమాలపై ప్రజలంతా కలిసి కట్టుగా పోరాటం చేయాలని, అవినీతి అక్రమాలను తరిమి కొట్టి ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఒక ఛాన్స్ అంటూ రాష్ట్ర ప్రజలను నమ్మించి అధికారంలోనికి వచ్చాక, యువత భవితను, రాష్ట్ర భవిష్యత్తును జగన్‌మోహన్ రెడ్డి నట్టేట ముంచారని అన్నీ వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. యువతకు ఉద్యోగ కల్పన, రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నేతలు మండలి రాంమోహన్‌రావు, బచ్చు రఘునాథ్, యలవర్తి చిన్న, కొండవీటి పాండు రంగారావు, తండు గంగాధర్, కొల్లూరి ఇమ్మానియేలులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని తెలుగుదేశం, జనసేన పార్టీల జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు లు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీల మిని మానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను వీవర్స్ కాలనీలో ఇంటింటికి పంపిణీ చేసి మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల పాలనలో వ్యవస్థను విధ్వాంసం చేయడం తప్ప సాధించింది ఏదీ లేదని ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేసి అభివృద్ధి బంధావుడు చంద్రబాబుని గెలిపించుకోవాలని రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని పరిస్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. ఉచిత ఆర్‌టిసి ప్రయాణం, బిసి రక్షణ చట్టం, అన్నదాత, ఉచిత సిలెండర్లు, మహాశక్తితో ఇచ్చే ఆడబిడ్డ నిధి, చదువులకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. చంద్రబాబు సంపద సృష్టించి పేదలను సంపన్నులుగా మార్చేందుకు ప్రణాళిక రచించారని, సంపద సృష్టించగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీ నారాయణ, మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి బి కనకదుర్గ, మహిళా నేతలు యాసం లంకమ్మ తదితరులు పాల్గొన్నారు.




## చట్టాలపై అవగాహన సదస్సు

**వత్సవాయి జనవరి 12 మేజర్ న్యూస్ :** మండలంలోని మక్కపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో గురువారం రాత్రి వత్సవాయి ఎస్సై అభిమన్యు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయాన అందరం ఆలోచిద్దాం శాంతియుతంగా ముందుకు సాగుదాం బాధ్యతగల పౌరుడుగా నిలబడదాం అని అన్నారు. కోడి పందాలు, పేకాట, గుండాట వంటి ఆటలు ఆడవద్దు జైలు పాలు కావద్దని హితబోధ చేశారు. ఎవరితోనూ గొడవలు పడవద్దు శాంతియుత జీవనమే ముద్దు అని అన్నారు. ఆడవాని గౌరవిద్దాం వారి రక్షణకై నిలబడదామని అన్నారు. డయిల్ 112 దిశ చట్టాల ద్వారా నేర నివారణపై సమాచారం ఇద్దాం నేరస్తుల భరతం పడదాం అని అన్నారు. ఎలాంటి ఫంక్షన్స్ కైనా రోడ్లపై డీజేలు పెట్టొద్దని అలా పెట్టి న్యూసెన్స్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. మైనర్ బాలికలపై ఎలాంటి అఘాత్యాలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. చిన్న పిల్లలకు బైకులు ఇవ్వొద్దని అలా ఇస్తే బైకు యజమానిపై కేసులు నమోదు చేస్తామని చెప్పి అన్నారు. మీ పరిధిలో ఏమైనా చిన్న చిన్న గొడవలు జరిగితే సమయానం పాటించి గొడవలు పెద్దవి కాకుండా చూసుకోవాలని సూచించారు. పిల్లలను విద్య వైపు మరలించి వారు ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. విద్యార్థులకు సెల్ఫోన్ లు అసలు ఇవ్వొద్దని దాని వల్ల వారు పెదదోవ పడటానికి ముఖ్య కారణం అవుతుంది అని తల్లిదండ్రులకు సూచనలు చేసారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం వాటిని ప్రోత్సహించవద్ద అని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కొండ, విజయ్, ఎస్ సి కాలనీ పెద్దలు, యువత, ఆడపడుచులు పాల్గొన్నారు.

## సీఎం జగన్పై నియోజకవర్గ టీడీపీ యువత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**పెడన, మేజర్ న్యూస్ :** యువతని మోసం చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం నియోజవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మునగాల భాస్కరరావు అన్నారు. ఈ మేరకు పెడన పోలీస్ స్టేషన్లో ముఖ్యమంత్రిపై పలికితపూర్వకంగా ఫిర్యాదు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ యువతని మోసం చేసినటువంటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు యువతకు మాయమాటలు చెప్పి బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే ప్రతి చేస్తానని చెప్పి 60 వేల ఎస్సై కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాను మెగా డీఎస్సీ రిలీజ్ చేస్తానని చెప్పి ఇలా అనేక హామీలు ఇచ్చి యువతను మోసం చేశారని చెప్పి తెలియజేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి బెజవాడ నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కార్పొరేషన్ ద్వారా పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేస్తామని చెప్పి అసలు గతంలో వచ్చే రుణాలు కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లాల వారీగా పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు చేసి నిరుద్యోగం అన్నదే లేకుండా చేస్తామని చెప్పారు అనేక రకం అయినటువంటి మోసపూరితమైన వాగ్దానాలతో నమ్మించి గొంతు కోశారని తెలియజేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ఏ బేగ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి పారదర్శకతమైనటువంటి జాబ్ క్యాలెండర్ ని ఇంతవరకు విడుదల చేయలేదని సాక్షి క్యాలెండర్ మాత్రం ప్రతి సంవత్సరం అమ్ముకుంటున్నాడు అని ఈ ముఖ్యమంత్రిని యువతకి రావలసినటువంటి నిరుద్యోగ భృతిని కూడా రానివ్వకుండా ఉన్నటువంటి ముఖ్యమంత్రి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. మైనారిటీ యువజన విభాగ నాయకులు సులేమాన్ దాదా మాట్లాడుతూ యువతకి ఉద్యోగాలను మాయమాటలు చెప్పి వాలంటరీ పోస్ట్ లు ఐదువేల రూపాయలు జీతాల్ని ఉద్యోగాలుగా చెప్పుకుంటున్న ఈ ముఖ్యమంత్రి యువతని మద్యానికి గంజాయి వంటి వ్యసనాలకు బానిసను చేసి యువత జీవితాలతో ఆడుకున్నటువంటి ఈ ముఖ్యమంత్రి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వలవల తాతాజీ, 19 వ వార్డు ఇంచార్జ్ పర్సా జితేంద్ర, 18 వ వార్డు ఇంచార్జ్ సేనాపతి అజయ్, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహన కార్యదర్శి రిబ్బ పవన్ కుమార్, యువత ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లెకు పొందాం కార్యక్రమం



**గన్నవరం(ఉంగుటూరు), జనవరి 12, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉంగుటూరు మండలం తరిగొప్పుల గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్, ఎం.పి.టి.సి సభ్యులు, మండల స్థాయి ప్రజా పత్రినిధులు అధ్యక్షత పల్లెకు పొందాం కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు వి.సరోజినీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలు ద్వారా గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవినీతి రహితంగా, సమయ పాలనలో ఎంతో ఉపయోగ పడుతుంది అని, సంక్షేమం, అభివృద్ధి పనులు సమాచారం తెలియ చేయుట జరుగుంతుందని తెల్పినారు. గత 4 సం. నుండి నందమూరు గ్రామ సచివాలయంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదలీ పథకాలు ( వైఎస్ఆర్ ఫించను కానుక, జగనన్న అమ్మబడి, వైఎస్ఆర్ చేయూత,జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ రైతు భరోసా, రైతులకు ఉచిత పంట భీమా రైతులకు సున్నా వడ్డీ, కాపు నేత్రం, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, వాహన మిత్ర, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,జగనన్న తోడు వడ్డీ, వివిధ ప్రభుత్వం పథకాల ద్వారా లబ్దిదారులు బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరిగినది అని, పరోక్ష ప్రయోజనాలు ( ఇల్లు స్థలాలు, జగనన్న విద్యా కానుక, నగదు బదలీ పథకాలు, జగనన్న తోడు, జగనన్న గోరుముద్ద, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, కంటి వెలుగు,) ద్వారా రూ.13 కోట్ల 06లక్షలు రూపాయలు లబ్ది అందినట్లు అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుంది ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు గురించి వివరించాలి అని తెల్పినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.అనిత, వార్డు సభ్యులు ఆర్.నాగరాజు, ఎం.పి.టి.సి సభ్యులు టి.నటరాజ్, వై.ఎస్.ఆర్.సి.పి మండల అధ్యక్షుల వింత శంకర్ రెడ్డి,మండల పార్టీవై.ఎస్.ఆర్.సి.పి మండల కన్వీనర్ జి.బాలాస్వామి, మండల సచివాలయ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి (నాని), గ్రామ పెద్దలు కె. రామ్మోహనరావు, దాదా సాహెబ్, తులిమిల్లి సత్యనారాయణ, ప్రజలు, వాలంటీర్లు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**మొవ్వ మేజర్ న్యూస్:** మొవ్వ, అయ్యంకి, కాజా విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సబ్ స్టేషన్లలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మొవ్వ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ రమేష్ బాబు తెలిపారు. ప్రతినెల రెండవ శనివారం విద్యుత్తు సబ్ స్టేషన్ల మరమ్మతుల నిర్వహణ నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖాధికారులకు సహకరించవలసిందిగా ఏఈ రమేష్బాబు కోరారు.

## సేవను మించిన పవిత్ర కార్యం మరొకటి లేదు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**గన్నవరం, జనవరి 12, మేజర్ న్యూస్ :** గన్నవరం లోని బీ కే ఆర్ వృద్ధాశ్రమం, అమ్మ చిల్డ్రన్ హోమ్ ల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అనాధ బాలలకు వృద్ధులకు నూతన వస్త్రాల బహుకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి విచ్చేశారు. తొలిత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవను మించిన పవిత్రకార్యం మరొకటి లేదని అనాధ బాలలకు వృద్ధులకు శేషు మాధవి చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. అందరూ ఉండి దిక్కులేని అనాధలుగా ఉన్న వృద్ధులను చేరదీసి బిడ్డలా సేవలు చేయడం అభినందించదగ్గ విషయమని, అనాధ బాలలను అక్కున చేర్చుకొని అమ్మగా వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్న శేషు మాధవి గొప్ప మనసున్న వ్యక్తి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బి కే ఆర్ సేవా సంస్థల చైర్మన్ కానూరి శేషు మాధవి మాట్లాడుతూ వృద్ధులకు, బాలలకు సేవ చేయటం తన పూర్వజన్మ సుకృతం అని, భవిష్యత్తులో మరిన్ని సేవలను అందించడానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈరోజు పురంధేశ్వరి ఆశ్రమాన్ని సందర్శించడం చాలా ఆనందదాయకంగా ఉందని ఆమె అన్నారు. సభానంతరం ఆశ్రమంలోని వృద్ధులను, బాలలను పురంధేశ్వరి ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ముచ్చటించారు. ఆశ్రమంలోని అనాధ బాలలకు, వృద్ధులకు సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను ఆమె చేతుల మీదుగా బహుకరించారు. అంతేకాకుండా ఇద్దరు వితంతువులకు జీవనోపాధి నిమిత్తం రెండు కుట్టుమిషన్లను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, బిజెపి నాయకులు లంక దినకరన్, షేక్ బాజీ, బి కే ఆర్ వృద్ధాశ్రమం కార్యదర్శి సత్య వేద కుమార్, నల్లూరు కోటేశ్వరరావు, పోలవరపు అనిల్, గాయత్రి, నాగబాబు, కొత్తంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సాంప్రదాయాల ముసుగులో కోడిపందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తప్పవు



**గుడివాడ, మేజర్ న్యూస్:** సంక్రాంతి సాంప్రదాయాల ముసుగులో కోడిపందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ 2టౌన్ సీఐ తులసీధర్ హెచ్చరికలు జారీచేశారు. కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా ఆదేశాలతో గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్ సారధ్యంలో రాబోయే సంక్రాంతి పండగ పురస్కరించుకొని కోడిపందాలు, ఎటువంటి జూద క్రీడలు నిర్వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పోలీసు హెచ్చరికలు దిక్కరించి ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. గతంలో జూద క్రీడలు ఆడి కేసులు నమోదైన జూదరులను స్టేషన్ కు పిలిచి కౌన్సిలింగ్ చేసి ముందస్తుగా బైండ్ ఓవర్ కేసులు పెట్టినట్టు చెప్పారు. అలాగే పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్స్, రౌడీలకు కూడా కౌన్సిలింగ్ చేసినట్టు చెప్పారు. తమ పరిసర ప్రాంతాలలో జూదాలు ఆడే వారి సమాచారం అందజేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచి, అసాంఘిక శక్తులపై కఠినచర్యలు ఉపక్రమిస్తామని సీఐ బి తులసీధర్ అభయమిచ్చారు.

## పురుషుల బాడ్మింటన్ విజేత అరిసేపల్లి

### మహిళల విజేత బోగిరెడ్డిపల్లి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బాల భవన్ ఇండోర్ కోర్టులో జరిగిన మండల స్థాయి బాడ్మింటన్ పోటీలు హోరా హోరీగా జరిగాయి. నాకౌట్ విధానంలో జరిగిన బాడ్మింటన్ టోర్ని లో పురుషుల ఛాంపియన్షిప్ ని అరిసేపల్లి సచివాలయం కైవసం చేసుకోగా మహిళల విభాగంలో బోగిరెడ్డిపల్లి సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. ముందుగా మహిళల విభాగంలో నిర్వహించిన పోటీల్లో బోగిరెడ్డిపల్లి, కోన జట్లు చక్కని ఆటతీరు ప్రదర్శించి ఫైనల్ లోకి ప్రవేశించాయి. తుది పోరులో బోగిరెడ్డిపల్లి జట్టు అద్భుత ప్రదర్శన కనబరచి 21-16 స్కోరుతో కోన జట్టు పై విజయం సాధించి నియోజకవర్గ స్థాయి పోటీల్లోకి ప్రవేశించింది. అనంతరం జరిగిన పురుషుల పోటీల్లో అరిసేపల్లి సచివాలయం జట్టు దూకుడైన ఆట తీరుతో ప్రత్యర్థి జట్లు అన్నింటిని మట్టి కరిపించి ఫైనల్ కి చేరుకుంది. ఫైనల్ లో తాళ్లపాలెం-1, అరిసేపల్లి జట్లు తలపడగా అరిసేపల్లి జట్టు 21-13 స్కోరు తేడాతో తాళ్లపాలెం -1 జట్టు పై విజయ సాధించి నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. అరిసేపల్లి ఆట గాడు నాగబాబు తన ఆట తీరుతో క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు. విజేత లను ఎంపీడీఓ బాలకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

# అమ్రిత సాయిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు







**కంచికచర్ల జనవరి 12 మేజర్ న్యూస్ :** పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, ఈ సంక్రాంతి కి ప్రతి ఇల్లు ధన, ధాన్యాలతో, భోగ భాగ్యాలతో కళ కళ లాడుతూ ఉంటుందని తెలియ చేశారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు.

కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం శ్రీధర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే అందరికి గుర్తుకు వచ్చేది రంగ వల్లులు, గాలి పటాలు, గంగిరెద్దుల వారు, హరి దాసులు అని, ప్రతి ఇంటిని, పశువులను అలంకరించటం జరుగుతుందని తెలిపారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యం లో కళాశాల విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు, మెహందీ పోటీలు, గాలి పటాల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన వారికి కళాశాల యాజమాన్యం తరుపున ప్రశంసా పత్రాలు, మొమెంటోలు, బహుమతులు అందచేశారు. కళాశాల లో ఏర్పాటు చేసిన కోలాటం, రంగవల్లుల, గంగిరెద్దుల (డూ డూ బసవన్న) వారితో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా జరిగింది. కళాశాల విద్యార్థులు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ముగ్గుల పోటీలో ప్రధమ బహుమతి పాలిటెక్నిక్ కు చెందిన కె.వర్షిత, కె.హర్షిత లు గాలి పటాల పోటీల్లో ప్రధమ బహుమతి జి.మృణాల్, మెహందీ పోటీల్లో ప్రధమ బహుమతి షేక్ షబాషి కైవసం చేసుకున్నారు. ఈ కారక్రమం లో కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగు చేసుకునే భూముల్ని లాక్కుంటే చూస్తూ ఊరుకోం..



**వత్సవాయి జనవరి 12 మేజర్ న్యూస్ :** మండలంలో భీమవరం గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకొని తరతరాలుగా ఆ గ్రామంలో దళితులు, కొన్ని ఇతర కులాలు రైతులు సాగు చేసుకుంటున్న పోరంబోకు భూములను బలవంతంగా సేకరించడం ఆపాలని ఆ భూమిలో రైతులు అడుగుతున్న విధంగా పట్టాలి ఇచ్చే ప్రక్రియని మొదలు పెట్టాలని మానవ హక్కుల వేదిక బృందం డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రాజేష్, రాష్ట్ర కార్యదర్శి జి రోహిత్ మానవ హక్కుల వేదిక బృందం వారు శుక్రవారం గ్రామంలో నిజనిర్ధారణ జరిపింది. వారు మాట్లాడుతూ భీమవరం గ్రామంలో జాతీయ రహదారిని అనుకొని కొంగరమల్లయ్య గట్టును ఆనుకొని ఉన్న 273/1, 273/2, 274, 275 సర్వే నెంబర్లు దాదాపు 20 ఎకరాల గుట్ట పోరంబోకు భూమిని వ్యవసాయానికి ఆమోదయోగ్యంగా మార్చుకొని తరతరాలుగా గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు సాగు చేసుకుంటున్నారు. అందులో కొంత భూమిని పక్కనే ఉన్న చిల్లకల్లు టోల్గేట్ పేరు మీద పరిహారమేమీ చెల్లించకుండా ఎందుకు దారదత్తం చేసారో అధికారులు దానికి సమాధానం చెప్పాలి అని అన్నారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మిగతా భూములనే రైతులు పత్తి,శనగ, కందులు పండించు జీవనం సాగించు కుంటున్నారు. తాము సాగు చేసుకుంటున్నా భూములను పట్టాలు ఇవ్వమని కనీసం 2004 నుండి అడుగుతూ వస్తున్నారు. అయితే ప్రభుత్వం నానవేస్తూ, దాటవేస్తూ వస్తున్నదని అన్నారు. ఒక రెండు సంవత్సరాలు క్రితం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం 20 సంవత్సరాల అనుభవంలో ఉన్న అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ పట్టాలు ఇస్తామని తెలిసినప్పటికీ ఆ రైతుల తమకే కూడా పట్టాలి ఇవ్వాలి అని అడగడం జరిగింది. దాని తర్వాత స్థానిక అగ్రకుల నాయకులు ప్రొద్భలంతో అప్పటివరకు గుర్తు రాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ట్రామా సెంటర్ పేదలకు రెండున్నర స్థలం ఇప్పుడు గుర్తొచ్చాయని అని అన్నారు. ఆ భూమిలోని కడతామని పది కిలోమీటర్ల దూరంలో ఉన్న చిల్లకల్లు జగ్గయ్యపేట వారికి ఇక్కడ దళితుల సాగు చేసుకునే స్థలాల్లో ఇస్తామని బయలుదేరారు.

ఇప్పటివరకు భీమవరం గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది లేదు అని అన్నారు. అలాగే భీమవరం గ్రామంలో ప్రభుత్వం పోరంబోకు చాలానే ఉంది అక్కడక్కడ లేకుండా వీరి పొలాల్లో పెట్టాల్సిన పని ఏంటి ? అదే కాక రహదారికి ఒకపక్క భీమవరం ఉండగా ఈ పొలాలు మరోపక్క ఉన్నాయి. ఊర్లో పెట్టకుండా రహదారికి అవతల పెట్టవలసిన అవసరం ఏంటి ఎల్లప్పుడూ రద్దీగా ఉండే ఈ రహదారి రోజు ప్రజలు దాటుకుంటూ ఆసుపత్రికి వెళ్లాలా? జనాలు. ఇది ఇలా ఉండగా తమ పొలానికి పట్టాల కోసం అడుగుతున్న దళితులను స్థానిక పాలక పార్టీ అగ్రకుల నాయకులు బెదిరించడం, దూషించటం జరుగుతుంది అని అన్నారు. దళితులు జాతీయ రహదారి పక్కన భూమికే పట్టాలు వస్తే తమ ఆధిపత్యానికి గండిపడుతుందని భావన తప్ప ఇది ఏమీ కాదు అన్నారు. రైతులు నిరసన తెలుపటం లో వారి భూమికి బదులు ప్రతి రైతుకు నాలుగు సెంట్ల స్థలం పొలాల దగ్గర ఇస్తామని ఇప్పుడు కొత్త రాగం ఎంచుకున్నారు. అయితే ఇది నమ్మశక్యంగా ఏమాత్రం లేదు నమ్మటానికి రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదన్నారు. అడ్వన్స్ పొజిషన్ కి అనుగుణంగా రైతుకు రైతులకు కనీస హక్కులు ఉంటాయి కనుక ప్రభుత్వం భీమవరం గ్రామంలో బలవంతంగా భూమిని సేకరించి ప్రయత్నాలు మానుకోవాలని, రైతులు కోరిన విధంగా వారి పొలాలు పట్టాలు ఇచ్చే ప్రక్కనే ప్రారంభించాలని మానవ హక్కుల వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం లో గ్రామ దళితులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తరలించాలి



**చల్లపల్లి-మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో పంచాయతీకి కూతవేటు దూరంలో ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్తను పారవేసి డంపింగ్ యార్డుగా మార్చి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనీ, తక్షణమే డంపింగ్ యార్డును మరోచోటకు మార్చాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డంపింగ్ యార్డులా మారిన ఆ ప్రదేశం వద్ద నిరసన చేపట్టారు. కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడవేస్తుండటంతో కాకులు, కుక్కలు వాటిని తీసుకువచ్చి సమీపంలో నివసిస్తున్న తమ ఇళ్ల వద్ద పడవేస్తున్నాయని తెలిపారు. సెప్టిక్ ట్యాంకు వ్యర్థాన్ని సైతం ఇక్కడే పారబోస్తున్నారని తెలిపారు. చెత్తను తగలబెట్టడం కారణంగా వచ్చే పొగ, దుర్వాసనకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామనీ, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొగ కారణంగా వాహనదారులు ప్రమాదాలకుగురవుతున్నారనీ, ఇటీవల రెండు బస్సులు ఢీకొనే ప్రమాదం నుంచీ తృటిలో తప్పించుకు న్నాయనీ, ఒక బస్సు వంతెన సైడ్వాల్ను గుద్దుకుందని తెలిపారు. రెండేళ్లుగా డంపింగ్ యార్డును మార్చాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం లభించలేదన్నారు. ప్రభుత్వం స్థలం కొనుగోలు చేసైనా మరోచోట డంపింగ్ యార్డు ఏర్పాటుచేయా లని డిమాండ్ చేశారు. సమీప ఎస్టీ కాలనీ వద్ద అంగన్వాడీ కేంద్రం సైతం ఉందన్నారు. మురుగుకాల్వ పూడ్చి డంపింగ్ యార్డుగా మార్చుతున్న కారణం గా వర్షాల సమయంలో ముంపు సమస్య తలెత్తుతుందని పలువురు రైతులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డును మరోచోటకు మార్చాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డును మార్చేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు దోనేపూడి శిరీష, మాజీ ఎంపీటీసీ కొల్లి శిరీష, కంఠంనేని కళ్యాణ్, మైనేని సుధ, కనకమేడల వాసు తదితరులు పాల్గొన్నారు.

## సభ ప్రాగణం వద్ద భూమి పూజ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ఈ నెల 18న జాతీయ తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు రా..కదలిరా కార్య క్రమం గుడివాడలో నిర్వహిం చనున్న సందర్భంగా శుక్రవారం ఉదయం సభ ప్రాంగణం వద్ద జరిగిన భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులతో కలిసి కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.

## కేంద్రం పంపిన నిధులు జమ చేయాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** తాజాగా 4రోజుల క్రితం గ్రామాల అభివృద్ధికి కేంద్రం పంపిన 988 కోట్లు రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించాలని చూస్తోంది అని పెదయాదర సర్పంచ్ గళ్ళా తిమోతి పేర్కొన్నారు. తాజాగా దొంగిలించిన 600 కోట్ల రూపాయలు 4రోజులలో మా గ్రామ పంచాయతీల మండల పరిషత్తుల, జిల్లా పరిషత్ ల ఖాతాల్లో జమ చేయాలనీ లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసిలతో కలిసి తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి మా తడాఖాను రాష్ట్ర ప్రభుత్వానికి రుచి చూపిస్తామని పంచాయతీ రాజ్ వ్యవస్థాపకులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు అదేశల మేరకు ఏపి సర్పంచుల సంఘం అధికార ప్రతినిధి , పెదయాదర సర్పంచ్ గళ్ళా తిమోతి ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12, 918 గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022-23వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండవ విడత నిధులు 988 కోట్ల రూపాయలను తాజాగా 4 రోజుల క్రితం సర్పంచులకు, ఎంపిటిసి లకు ,జడ్పిటిసి లకు, ఎంపీపీ లకు ,జిల్లా పరిషత్ చైర్మన్ లకు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు మాకు స్పష్టంగా కేంద్ర ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారం తెలిసినది కానీ కేంద్రం పంపిన 988 కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 393 కోట్ల రూపాయలు మాత్రమే ఈ రోజు PROCEEDINGS NO...2095678/CPR & RD/H1 20023 ద్వారా మా గ్రామ పంచాయతీ పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమ చేసినది. కానీ మిగిలిన 600 కోట్ల రూపాయలను మా పంచాయతీలకు ఇవ్వకుండా దొంగిలించి దారి మళ్లించి వేసినది ఆవేదన వ్యక్తం చేశారు.

## వీఆర్ఏల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### సీసీఎల్ఏ అడిషనల్ కమిషనర్ ఇంతియాజ్ కి వినతి పత్రం అందించిన ఏపీ రెవెన్యూ జేఏసీ చైర్మన్ విఎస్ దివాకర్



విజయవాడ, **మేజర్న్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై సీసీఎల్ఏ అడిషనల్ కమిషనర్ ఇంతియాజ్ కి వినతి పత్రం అందించారు. ఏపీ రెవెన్యూ జేఏసీ చైర్మన్ విఎస్ దివాకర్ వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వము త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై అడిషనల్ కమిషనర్ ఇంతియాజ్ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను సిఎస్ ద్వారా త్వరితగతిన పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగింది, వీఆర్ఏల సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ వీఆర్ఏ ల సమస్యలు, పే స్కేలు లేదా 21 వేతనం ఇవ్వాలని, నామిని, అర్హత మేరకు విఆర్ఓ ప్రమోషన్లు, పరిష్కరించని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఇంతియాజ్ తో మాట్లాడడం జరిగింది. మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చారు. రెవెన్యూ జేఏసీ విఎస్ దివాకర్, వెంకటేశ్వరరావు , లక్ష్మీ రెడ్డి, వీఆర్ఏల గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘ నాయకులు ధైర్యం, సత్య రాజు, ప్రభాకర్ రావు, కేస్ నారాయణ, ఆది వెంకటరమణ, కే శేషయ్య, సామియేలు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు పెద్దన్న, గణేష్, సంగయ్య, తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలా?



## పెద్ద అవుటుపల్లి లుర్ద్ నగర్‌లో కట్టడాలు

## సిద్దార్థా మెడికల్ కాలేజీ వద్ద నిర్మిస్తున్న దుకాణాలు

## నిర్మాణాలను మొదట్లోనే ఆపకపోతే ఇబ్బందులే

**విజయవాడ మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. కొందరు స్థానిక నేతలు కుమ్మక్కై ఈ నిర్మాణాలను చేపడుతుండడంతో ప్రమాదం పొంచి ఉంది. విజయవాడ నుంచి విశాఖపట్నం వరకు ల్ వేసిన నాలుగు లైన్ల హైవే రోడ్డులో పెద్ద అవుటుపల్లి సిద్దార్ధ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న జాతీయ రహదారిపై స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. నాలుగు లైన్ల రోడ్లు దాని పక్కనే సర్వీసు రోడ్డు వేసిన తరువాత సుమారు 30 మీటర్ల వరకు భవిష్యత్తు అవసరాల కోసం ఎన్ హెచ్ అధికారులు ఖాళీ స్థలం వదిలారు. భవిష్యత్తులో రోడ్ల విస్తరణను చేయాలన్న లేదా గ్రీనరీ పెంచాలన్న ఆ ఖాళీ స్థలాలు జాతీయ రహదారికి ఎంతో అవసరం. అయితే స్థానిక అధికార పార్టీ నాయకుల్లో అండదండలతో సిద్ధార్థ మెడికల్ కాలేజీ వద్ద లో ఏకంగా శాశ్వత కట్టడాలని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాల గురించి తెలుసుకున్న నేషనల్ హైవే అధికారులు కూల్చివేతకు సిద్ధమవ్వగా స్థానిక అధికార పార్టీ నేతలు మంత్రివర్గంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తికి ఫోన్ చేయటం, ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నిర్మాణాలను కూల్చవద్దని ఆదేశించడంతో వారు వెనక్కి వెళ్లిపోయారు. నిర్మాణాలు చేపడుతున్న వారు రోడ్డు విస్తరణలో తమకు రావలసిన నష్ట పరిహారం పూర్తిస్థాయిలో రాలేదని, రావలసిన నష్ట పరిహారం చెల్లిస్తారా? లేక దుకాణాలకు అనుమతి స్తారా? అని సంబంధిత అధికారులను అడిగితే ఎటు వంటి సమాధానం రాలేదనీ, అందుకే తాము నిర్మా ణాలు చేపట్టామని చెబుతున్నారు. నిర్మాణాలను అడ్డుకోవటానికి వెళ్ళిన అధికారులపై స్థానిక నేతల అండతో వారు దౌర్జన్యాలకు సైతం దిగుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులను వివరణ కోరితే రోడ్డు విస్తరణలో స్థలం ఇచ్చిన వారందరికీ పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించామని, ఆక్రమణలు ఎక్కడ జరుగుతున్నాయో చూసి వాటిని కూల్చేస్తామన్నారు. ఏదేమైనా జాతీయ రహదారులపై జరగుతున్న శాశ్వత కట్టడాల నిర్మాణాలను మొదట్లోనే ఆపకపోతే మున్ముందు మరి కొంతమంది ఇదే తరహాలో ఆక్రమణలు చేసే అవకాశం ఉందన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.



# దివిసీమలో ఘనంగా వివేకానందుని జయంతి ఉత్సవములు







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వివేకానందుని జయంతి,జాతీయ యువ జన దినోత్సవాన్ని దివిసీమలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానందుని 161 వ జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జనసేన పార్టీ నేత మాదివాడ వెంకట కృష్ణ తన కార్యాలయంలో వివేకానందుని చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్వామి వివేకానంద పాటించిన సూత్రాలు, చేసిన ఉపదేశాలు భారతీయ యువతకు గొప్ప స్పూర్తిని ఇవ్వగలవని, మన ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసిందన్నారు. 1863 జనవరి 12 వ తేదిన కలకత్తాలో జన్మించిన స్వామి వివేకానంద పలు మత సిద్ధాంతాలను ఆకలింప చేసుకుని కొంత కాలం బ్ర హ్మ సమాజ ప్రభావంలో గడిపారని, శ్రీరామ కృష్ణ పరమహంస సన్నిదితో తన అంతరంఘీక సంఘర్షణ తొలిగ ప్రసంతత చేకూరడంతో వారికి శిష్యు డు అయ్యారన్నారు. రామకృష్ణ పరమహంస మరణం అనంతరం సన్యాసం స్వీకరించి స్వామి వివేకానందుడు అయ్యాడని షికాగోలో జరుగుతున్న ప్రపంచ సర్వమత మహా సభలకు హాజరై మన వేదాల సారాన్ని వారికి తెలి యచెప్పడంతో ప్రపంచంలోని మానవులు అందరూ అన్నదమ్ములని తెలియ చెప్పడానికి సోదర సోదరిమణుల అని పిలిచిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశం ఆర్థికంగా పేద దేశం అయినా ఆధ్యాత్మికంగా సంప న్నదేశం అని చాటారన్నారు. ప్రయత్నిస్తే అన్నీ సాధ్యమే అని చాటిన మహో న్నత వ్యక్తి సామి వివేకానందుడు అన్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ప్రభుత్వ డిగ్రి కళాశాలలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఆయన వెంట జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గాజుల శంకరరావు, ఎం.పి.టి.సి బొప్పన బాణు, పంచాయితీ వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ్, జనసైనికులు పాల్గొని ఘన నివాళ్ళు అర్పించారు. వాకర్స్ ఆద్వర్యంలో వివేకానందుని జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రి కళాశాలలో గల వివేకానందుని విగ్రహానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిమ్మన సుబ్బారావు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఆయన వెంట మాదివాడ మారుతి, బచ్చు ఆదినారాయణరావు, పరిశె రామారావులతో పాటు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరిక్షలు చట్ట రీత్య నేరం




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మీటింగ్ హాలులో కె.వి రమణమూర్తి సెక్రటరీ, డిఎల్ఎస్ఏ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీత భాయి అనుమతితో ఆజ్మమ తున్నిషా మాజీ ప్రభుత్వ న్యాయవాది, డిఎల్ఎస్ఏ సభ్యులు ప్రీ-కాన్సెప్షన్ , ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం, 1994 తోపాటు ఇతర ప్రజోపయోగ చట్టాల పై జిల్లాలో ఉన్న 18 పీహెచ్సీ ఎంఓఎస్, సూపర్వైజర్స్, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఏఎన్ఎంఎస్ కు అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరం. స్కానింగ్ అనేది పిండం యొక్క అభివృద్ధి, పెరుగుదలలో ఏమైనా డిఫెక్ట్స్ ఉన్నవి ఏమో అని తెలుసుకొనుటకు మాత్రమే ఉపయోగించవలెను అని తెలియజేశారు. ఆడ మగ సమానమే, తల్లి ఆడబిడ్డకు శత్రువు కాకూడదు, బిడ్డకి తల్లి కడుపులో ఉండగానే పిసిపి ఎన్ డి టి చట్టం ద్వారా ఆడబిడ్డకు రక్షణ కల్పిస్తుంది. ఈ చట్ట ప్రకారం పుట్టబోయేది ఆడబిడ్డ లేక మగ బిడ్డ అని అడగకండి అది చట్టరీత్యా నేరం లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వైద్యునికి చట్ట ప్రకారం మొదటి తప్పుకు మూడు సంవత్సరముల జైలు శిక్ష, 50 వేల రూపాయలు జరిమానా తో పాటు భారత వైద్యమండలిలో వారి వైద్య ధ్రువీకరణ పత్రము 5 సంవత్సరాల వరకు తొలగించబడు తుందన్నారు. తదుపరి లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానాలతో పాటు భారత వైద్యమండలిలో వారి వైద్య ధ్రువీకరణ పత్రము శాశ్వతముగా తొలగించబడుతుందన్నారు. ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్ష చేసిన వారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులే లింగ నిర్ధారణ పరిక్షలు చట్ట రీత్య నేరం. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ప్లానింగ్ ఎస్ ఓ, ఆనంద్, బి. శివ సాంభి రెడ్డి హెచ్ఈఈఓ,హెల్త్ ఎడ్యుకేటర్, బి .రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన జూనపూడి సప్త స్వరాలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం బొర్రా నటేష్ బాబు సదన్‌లో శుక్రవారం జూనపుడి సప్త స్వరాలు అనే సంగీత విభావరి కార్యక్రమం నిర్వ హించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది గాయక, గాయ నిమణులు పాల్గొన్నారు. గెలుపొందిన గాయకులలో ఎవి సిమ్సన్, ఎవి ఎన్ రణధీర్ మొదటి రెండవ బహుమతులు, గాయని మణులలో ఈ రుక్మిణి, జై పూర్ణ, ఉమాదేవి మొదటి రెండవ మూడో బహుమతులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం జూనపూడి చిన్ను ఆర్గనైజేషన్ లో జరిగింది.

## నాలుగు పళ్ళ విభాగంలో ముగిసిన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు




**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కొడాలి నాని-చిన్ని సోదరుల ఆధ్వర్యంలో గుడివాడ కే కన్వెన్షన్ ప్రాంగణంలో ఎన్టీఆర్ 2 వైఎస్సార్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు విజయవంతంగా జరుగుతున్నాయి. రెండవ రోజు నాలుగు పళ్ళ విభాగంలో ప్రదర్శనలు ముగిశాయి. పల్నాడు జిల్లా గురజాల గ్రామానికి చెందిన లింగ అంజయ్యచౌదరి ఎడ్ల జత ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా మేడికొండూరుకు చెందిన ఐదుళ్ళ పల్లి శ్రీనివాసరావు, పాలడుగు కంబైన్స్ శాఖమూరి పవన్ కుమార్ చౌదరి ఎడ్ల జత ద్వితీయ స్థానంలో, గుంటూరు జిల్లా తుళ్లూరు - పెద్దపరిమికు చెందిన మోదుగుల రామిరెడ్డి ఎడ్ల జతలు తృతీయ స్థానంలో నిలిచాయి. తొలి మూడు స్థానాలతో పాటుగా తొమ్మిది స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతలకు వైసీపీ నాయకులు, ఎన్టీఆర్ 2వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అవా ర్డులు, నగదు బహుమతులు అందజేశారు. అవార్డుల ప్రదాన కార్యక్ర మంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్ఆర్సిపి నాయకులు గాది రెడ్డి రామలింగారెడ్డి, గిరి బాబాయ్, శ్రీనివాసరెడ్డి, కొలుసు నరేంద్ర, ముడెడ్ల ఉమా, ట్రస్టు సభ్యులు పాలడుగు రాంప్రసాద్, వల్లభనేని బానుప్రకాష్, పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నాలుగు పళ్ళ విభాగంలో పోటీలు ముగియడంతో, అరు పళ్ళ విభాగంలో పోటీలు ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమంలో ప్రదర్శనల రిఫరీ రాధాకృష్ణ ప్రసాద్, పశు పోషకులు, రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



**కంచికచర్ల జనవరి 12 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నం దిగామ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక మోడల్ కాలనీలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రజలతో మాట్లాడుతూ మద్యం నిషేధిస్తానని దానికి భిన్నంగా మద్యాన్ని ఏర్లై పారిస్తున్నారన్నారు ఈ ముఖ్యమంత్రి ప్రతి ఏడాది జనవరిలో జాబు కాలండర్ ప్రకటిస్తానని వా గ్దానాలు గుప్పించారు అని గుర్తు చేశారు. కానీ నేటి యువతకు ఉద్యోగాలు దేవుడు ఎరుగు అని ఎద్దేవా చేశారు యువతకు ఉద్యోగాలు లేకపోవడంతో రాష్ట్రంలో గంజాయస్తులుగాను ,మద్యానికి బానిసలై వారి నిండు నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని సౌమ్య ఆవేదన వ్యక్తం చేశారు. రేపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నా మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న రేపు రాబోవు ఎన్నికల్లోచంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను సౌమ్య దేశం నాయకులతో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ,గుర్రం రామకృష్ణ, గుత్తరత్నంగుత్త ఓంకార్, వేమ వెంకట్రావు ,తాడపనేని లక్ష్మణరావు, దుర్గా, గూడవల్లి గణేష్, వనపర్తి వెంకటేశ్వర, చాప మోహన్, వెంకటేశ్వరరావు, బాణావత్ సైదులు, షేక్ మస్తాన్, గుత్త రమేష్ ఓర్సు రాజేష్ షేక్ రఫీ పఠాన్ బాజీ ఖాన్, నన్నపనేని వెంకటేశ్వరరావు దేశం నాయకులు పాల్గొన్నారు.